# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తావ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 227 ఆదివారం 25 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# మోడీ గ్యారంటీ గట్టెక్కిస్తుందా

- ఎన్నికల షెడ్యూల్ మరో వారం పదిరోజుల్లో వచ్చే అవకాశం
- ఎన్నికలకు సమాయత్తం అవుతున్నా అన్ని పార్టీలు
- తెలంగాణలో ప్రధానంగా మూడు పార్టీల మధ్యే పోటీ
- 10 నుంచి 14 సీట్లు గెలవాలని కాంగ్రెస్ వ్యూహరచన
- 8 నుంచి 10 స్థానాలపై బీఆర్ఎస్ గురి
- దక్షిణాదిలో కర్ణాటక, తెలంగాణలోనే ఆ పార్టీకి పట్టు
- ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాల్లో ఎక్కువ స్థానాలు సాధించాలని విజయసంకల్ప యాత్ర పేరుతో ప్రచారం

దేశంలో మోదీని మరోసారి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు

-2లో




# ఎన్ఐసీ చేతుల్లో ధరణి!

- ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ)కి అప్పగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం
- సీఎం రేవంత్‌రెడ్డికి ధరణి కమిటీ మధ్యంతర నివేదిక
- ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- హడావుడి నిర్ణయాలతో కొత్త చిక్కులు వచ్చాయి
- రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి
- మార్చి మొదటి వారంలో అన్ని ఎమ్మార్వో ఆఫీస్‌లలో సమస్యల పరిష్కారం చూపాలి
- ధరణి కమిటీ పూర్తి స్థాయి నివేదిక తర్వాత శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుంటాం
- 35 మ్యాడ్యూల్స్ ఉన్నప్పటికీ దేనికి దరఖాస్తు చేసుకోవాలో తెలియని పరిస్థితి ఉంది
- రెవెన్యూ శాఖ, రిజిస్ట్రేషన్‌ల శాఖల మధ్య సమన్వయ లోపం ఉంది

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మధ్యంతర నివేదికను ధరణి కమిటీని అందజేసింది. 2020 ఆర్వోఆర్ చట్టంలో లోపాలు ఉన్నాయని సీఎంకు ధరణి కమిటీ నివేదించింది. సీఎం రేవంత్ మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. 2.45 లక్షల పెండింగ్ సమస్యలను మార్చి మొదటి వారంలో అన్ని ఎమ్మార్వో ఆఫీస్‌లలో సమస్యల పరిష్కారం చూపాలన్నారు. హడావుడి నిర్ణయాలతో కొత్త చిక్కులు వచ్చాయని, ధరణి కమిటీ పూర్తి స్థాయి నివేదిక తర్వాత శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. 35 మ్యాడ్యూల్స్ ఉన్నప్పటికీ దేనికి దరఖాస్తు చేసుకోవాలో తెలియని పరిస్థితి ఉందని, రెవెన్యూ శాఖ, రిజిస్ట్రేషన్‌ల శాఖల మధ్య సమన్వయ లోపం ఉందని సీఎం అన్నారు. ధరణి పోర్టల్ పెండింగ్?లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి -మిగతా3లో







# కొంత మంది వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు

- యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల వేగవంతం..
- దృష్టి సారించిన రేవంత్ సర్కార్..
- త్వరగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ ను పూర్తి చేయాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి
- యాదాద్రి పవర్ ప్లాంట్‌లో సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం చేయాలి
- పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రుల బృందం
- యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు వేగవంతం చేసేందుకే క్షేత్రస్థాయి పర్యటన చేసాం
- ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుంది

నల్గొండ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. తరువాత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షలో కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనా దీప్తి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర -మిగతా3లో

# వీఐపీల డ్రైవర్లందరికీ ఫిట్‌నెస్ పరీక్షలు



- రోడ్డు ప్రమాదంలో కన్నుమూసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతల డ్రైవర్లకు టెస్టులు
- నైపుణ్యం లేని వారిని డ్రైవర్లుగా పెట్టుకోవద్దన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- 'మహాలక్ష్మి కింద కండక్టర్లు అనవసరంగా టికెట్లు కొడితే.. పట్టుబడితే చర్యలు తీసుకుంటాం.
- గతంలో రెగ్యులర్‌గా 44 లక్షల ప్రయాణాలు ఉంటే.. ఇప్పుడు 55 లక్షలకు పైగా ఉంది

హైదరాబాద్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ యువ నేత లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో కన్ను మూసిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఈ ఘటన దిగ్భ్రాంతి కలిగించింది. ఈ నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీఐపీల డ్రైవర్లందరికీ ఫిట్ నెస్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించినట్టు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రభుత్వం దీన్ని సుమోటోగా తీసుకుందని తెలిపారు. మొత్తం 33 జిల్లాల్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రముఖుల డ్రైవర్లకు ఫిట్ నెస్ టెస్టులు నిర్వహిస్తారని -మిగతా3లో

## తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు!

# వచ్చే వారమే బీజేపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్



- తొలి జాబితాలో మోదీ, షా..
- వందమంది అభ్యర్థులపై కసరత్తు!
- దేశవ్యాప్తంగా 543 లోక్ సభ స్థానాలకుగానూ 370 స్థానాల్లో గెలుపొందాలని బీజేపీ లక్ష్యం
- ఎన్డీయే కూటమి మొత్తంగా 400 సీట్లలో గెలుపొందాలని టార్గెట్
- తొలి జాబితాను విడుదల చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం

# 20 దేశాలను టార్గెట్ చేసిన చైనా హ్యాకర్లు



చైనాకు చెందిన హ్యాకర్లు విదేశీ ప్రభుత్వాలు, సంస్థలపై సైబర్ దాడులకు పాల్పడినట్లు కొన్ని మీడియా కథనాల ద్వారా తెలుస్తుంది. ఇండియాతోపాటు ఇతర దేశాలకు చెందిన గోప్యంగా ఉండాల్సిన సమాచారాన్ని దొంగలించినట్లు వార్తలు ప్రచురితమయ్యాయి. చైనా ప్రభుత్వం మద్దతున్న ఓ హ్యాకింగ్ సంస్థకు చెందిన కీలక పత్రాలు ఇటీవల లీకయ్యాయి. ఆ డాక్యుమెంట్లలో సంచలన విషయాలు బయటపడినట్లు కథనాలు వెలువడ్డాయి.

**సాఫ్ట్‌వేర్ లోపాలతో..**

విదేశీ ప్రభుత్వాలు, కంపెనీలు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఈ హ్యాకర్లు సైబర్ దాడులకు పాల్పడినట్లు అందులో తేలింది. మైక్రోసాఫ్ట్, యాపిల్, గూగుల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ వ్యవస్థల్లో లోపాలను ఉపయోగించుకుని ఈ దాడులు చేసినట్లు తెలిసింది. గతవారం గిట్‌హబ్‌లో లీకైన పత్రాలు షాంఘై కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఐసూన్ అనే కంపెనీకి చెందినవని సమాచారం. చైనా ప్రభుత్వ కంపెనీలు, మంత్రిత్వ శాఖలకు ఈ సంస్థ థర్డ్ పార్టీ హ్యాకింగ్ సేవలు అందిస్తోంది.

**20 దేశాలు టార్గెట్..**

ఇతర దేశాలకు సంబంధించిన కీలక సమాచారాన్ని సేకరించేలా సైబర్ దాడులకు పూనుకునేలా చైనా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుందని ఆ పత్రాల్లో ఉన్నట్లు తెలిసింది. భారత్, యూకే, తైవాన్, మలేషియాతోపాటు మొత్తం 20 దేశాలను లక్ష్యంగా చేసుకున్నట్లు అందులో ఉంది. అయితే ఈ పత్రాల లీక్‌కు ఎవరు బాధ్యులో కనుగొనేందుకు చైనా పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

**ఏం చేశారంటే..**

హ్యాకర్ల నుంచి లీకైన పత్రాల ద్వారా తెలిసిన సమాచరం ప్రకారం కథానాల్లో వెలువడిన వివరాలు ఇలా ఉన్నాయి.. భారత్ నుంచి 100 గిగాబైట్ల(జీబీ) ఇమిగ్రేషన్ డేటాను సేకరించారు. హ్యాకర్లు వివిధ దేశాల్లోని 80 టార్గెట్ల నుంచి డేటాను దొంగలించారు. దక్షిణ కొరియా టెలికాం ప్రొవైడర్ నుంచి 3 టెరాబైట్ల(టీబీ) కాల్ లాగ్స్ సమాచారాన్ని సేకరించారు. దీనిపై కేంద్రప్రభుత్వం స్పందించలేదు.

# తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు!



దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు గురించి ఊహాగానాలు ఎప్పటికప్పుడు వస్తూనే ఉన్నాయి. దేశంలో 2022 మే 22 నుంచి స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలు రానున్న రోజుల్లో తగ్గే అవకాశం ఉంది. నాలుగో త్రైమాసికంలో చమురు మార్కెటింగ్ కంపెనీలు లాభాల్లోకి వస్తే దేశంలో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి సూచనప్రాయంగా తెలిపారు. యూఎన్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా (యూఎన్‌జీసీఎన్ఐ) 18వ జాతీయ సమావేశాల సందర్భంగా కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరిమాట్లాడుతూ.. చమురు మార్కెటింగ్ కంపెనీలు గత నష్టాల నుంచి కోలుకున్నాయని, రాబోయే త్రైమాసికంలో లాభాలను చూడవచ్చని పేర్కొన్నారు. "మీరు వారిని (చమురు కంపెనీలను) అడిగితే, వారు తమ లాభం తగ్గిందని చెబుతారు.. కానీ వారు కోలుకున్నారు. నాలుతో త్రైమాసికం బాగుంటే ధరలను తగ్గించవచ్చని ఆశిస్తున్నాను" అని పూరి అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (%దీూజా%), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (%నూజా%) వంటి చమురు మార్కెటింగ్ కంపెనీలు గత మూడు త్రైమాసికాల్లో నిలకడగా లాభాలను నమోదు చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలోనే ఈ కంపెనీలు ఏకంగా రూ.11,773.83 కోట్ల లాభాన్ని నమోదు చేశాయి. గత మూడు త్రైమాసికాల్లో వారి ఉమ్మడి లాభాలు రూ.69,000 కోట్లను అధిగమించాయి.

# వచ్చే వారమే బీజేపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్



**ఢిల్లీ:** రానున్న పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ 370 సీట్ల గెలుపే లక్ష్యంగా పెట్టుకుంది. ఈసారి కూడా ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటికే పలు వేదికలపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సహా పలువురు బీజేపీ నేతలు కాంగ్రెస్, ప్రతిపక్ష ఇండియా కూటమిలో విమర్శల స్థాయిని పెంచారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా పలు రాష్ట్రాల్లో పొత్తులో భాగం సీట్ల పంపకం విషయంలో తీవ్రంగా కసరత్తు చేస్తూ దూసుకుపోతోంది. అయితే బీజేపీ సైతం తమ అభ్యర్థులను త్వరలో ప్రటించనున్నట్లు తెలుస్తోంది. వచ్చే గురువారం బీజేపీ.. దాదాపు 100 మంది లోకసభ అభ్యర్థులతో మొదటి జాబితాను ప్రటకటించనున్నట్లు సమాచారం. ఈ వందమంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్లు కూడా ఉంటాయని తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వచ్చే గురువారం బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ కానుంది. ఈ భేటీ అనతరం బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల మొదటి జాబితాను విడుదల చేస్తుందని సమాచారం. అయితే అభ్యర్థుల మొదటి జాబితా బీజేపీకి కీలకం కానుంది. బీజేపీ ఈసారి 370 సీట్లు గెలువాలని లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మొత్తంగా 400 సీట్లలో గెలుపొందాలని టార్గెట్ పెట్టుకుంది.

మొత్తంగా ఎన్డీఏ కూటమి 400 స్థానాల్లో గెలుపుబావుటా ఎగరేయాలని బీజేపీ భావిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 100 స్థానాల్లో గెలుపు గుర్రాలను ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ వారణాసి నుంచి రెండు సార్లు ఎంపీగా గెలిచారు.

ఇప్పటికే ప్రధాని నరేంద్రమోదీ ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసి సెగ్మెంట్ నుంచి పోటీ చేసి.. భారీ విజయాలను నమోదు చేసుకున్నారు. 2014లో 3.37 లక్షల మేజార్టీ, 2019లో 4.8 లక్షలకు భారీ మేజార్టీతో విజయం సాధించారు. ఇక..2019 సార్వత్రిక ఎన్నికల్లో హోంమంత్రి అమిత్‌షా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పోటీ చేసి గెలుపొందారు. గతంలో ఆ లోక్‌సభ స్థానంలో బీజేపీ దిగ్గజ నేత ఎల్‌కే. అద్వానీ ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే.

ఇటీవల జరిగిన బీజేపీ నేతల సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరు కష్టపడాలని.. రాబోయే 100 రోజులు కీలకమని చెప్పారు. ఈ సమయంలో ప్రతి లబ్ధిదారుడికి, ఓటరుకు చేరువ కావాలని సూచించారు. తాను మూడోసారి ప్రధాని కావాలని పని చేయట్లేదని.. దేశం కోసం పని చేయాలనుకుంటున్నట్లు మోదీ అన్నారు.'నేను దేశంలో వస్తున్న మార్పును అంచనా వేయగలను. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 కంటే ఎక్కువ సీట్లు గెలుస్తుంది. బీజేపీ సైతం సొంతంగా కనీసం 370 సీట్లలో విజయం సాధిస్తుంది' అని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. 15 మంది దుర్మరణం



ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నేటి (శనివారం)ఉదయం 10 గంటల సమయంలో భక్తులతో నిండిన ఒక ట్రాక్టర్ ట్రాలీ అదుపు తప్పి పటియాలీ–దరియావ్‌గంజ్ రహదారిలోని చెరువులో పడింది. అనంతరం అది బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, పలువురు చిన్నారులు ఉన్నారు. తీవ్రంగా గాయపడినవారిని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలిం చారు. పోలీసు విభాగానికి చెందిన ఉన్నతాధికారులతో పాటు పరిపాలన విభాగానికి చెందిన అధికారులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది మృతి చెందినట్లు అధికార యంత్రాంగం నిర్ధారించింది. పాటియాలీలోని సీహెచ్‌సీలో ఏడుగురు చిన్నారులు, ఎనిమిది మంది మహిళలు మృతి చెందారని సీఎంఓ డాక్టర్ రాజీవ్ అగర్వాల్ తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు.

# భారత్ జోడో న్యాయ యాత్రలో రాహుల్, ప్రియాంక!




కాంగ్రెస్ రెండో దశ భారత్ జోడో న్యాయ యాత్ర ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ నుంచి తిరిగి ప్రారంభమైంది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, పార్టీ అధినేత్రి ప్రియాంక గాంధీ ఓపెన్ జీపులో యాత్రలో పాల్గొన్నారు. వీరిని చూసేందుకు జనం తరలివచ్చారు. రాహుల్, ప్రియాంకలను స్వాగతిస్తూ జనం వారిపై పూల వర్షం కురిపించారు. ఈ సమయంలో సమాజ్ వాదీ పార్టీ కార్యకర్తలు కూడా యాత్రలో పాల్గొన్నారు. అమ్రోహా, సంభాల్, బులంద్‌షహర్, అలీఘర్, హత్రాస్, ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ వరకు జరిగే ఈ యాత్రలో రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ కూడా పాల్గొంటున్నారు. ఆదివారం ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా ఈ యాత్రలో పాల్గొననున్నారు. ఆగ్రా అనంతరం ఈ యాత్ర రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది. మార్చి 26న ఈ యాత్రకు విరామం కల్పించనున్నారు. రాహుల్ గాంధీ ఫిబ్రవరి 27, 28 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే పార్టీ సమావేశాలకు హాజరుకానున్నారు. అనంతరం భారత్ జోడో న్యాయ యాత్ర మార్చి 2న మధ్యాహ్నం 2 గంటలకు ధోల్‌పూర్ నుంచి తిరిగి ప్రారంభంకానుంది. ఈ యాత్ర మొరెనా, గ్వాలియర్, శివపురి, గుణ, షాజాపూర్, ఉజ్జయిని, మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాల మీదుగా సాగనుంది.

## 16 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియా నిషేధం..

### ఫ్లోరిడా రాష్ట్రంలో కొత్త చట్టానికి ఆమోదం

**ఫ్లోరిడా :** అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో సోషల్ మీడియా పై కొత్త చట్టాన్ని రూపొందించారు. 16 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు ఆ కొత్త బిల్లు ప్రకారం సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్‌లను వాడరాదు. ఆన్‌లైన్ వల్ల పిల్లల మానసిక స్థితి ప్రభావం పడకుండా ఉండేందుకు ఫ్లోరిడా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. చట్టసభలో పాసైన నిషేధ చట్టం ప్రస్తుతం రిపబ్లికన్ గవర్నర్ రాన్ డీసాంటిస్ వద్దకు వెళ్లనున్నది.కొత్త బిల్లు ప్రకారం 16 ఏళ్ల లోపు పిల్లల అకౌంట్లను టర్మినేట్ చేయనున్నారు. అండర్ ఏజ్ ఉన్న పిల్లలను స్క్రీనింగ్ చేసేందుకు థార్డ్‌పార్టీ వెరిఫికేషన్ వ్యవస్థను రూపొందించనున్నారు. కొత్త బిల్లుపై తుది నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ డిసాంటిస్ వెల్లడించారు. సోషల్ మీడియాతో పిల్లలకు ప్రమాదమే ఉంటుందన్న విషయాన్ని ఏకీభవిస్తానన్నారు. కానీ పేరెంట్స్ పర్యవేక్షణలో సోషల్ మీడియాను వాడవచ్చు అన్నారు.ఫ్లోరిడా హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో ఆ బిల్లుకు 108–7 ఓట్లు పోలయ్యాయి. సేనేట్ నుంచి కూడా ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. అయితే కొందరు విమర్శకులు ఆ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. అమెరికా రాజ్యాంగంలోని తొలి సవరణను ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపించారు. అయితే ఇన్‌స్టా, ఎఫ్‌బీకి చెందిన పేరెంట్ కంపెనీ మెటా .. కొత్త చట్టాన్ని తప్పుపట్టింది.

## చంద్రునిపై పక్కకు ఒరిగిన 'ఒడిస్సియస్'.. అయినా పనితీరు ఓకే



**కాలిఫోర్నియా:** జాబిల్లిపై 50 ఏళ్ల తర్వాత అడుగుపెట్టిన అమెరికా ల్యాండర్ ఒడిస్సియస్‌కు సంబంధించి ఆసక్తికర విషయాన్ని అమెరికా అంతరిక్ష పరిశోధన కేంద్రం నాసా వెల్లడించింది. ల్యాండ్ అయ్యే సమయంలో ఒడిస్సియస్ చంద్రుని ఉపరితలాన్ని నిర్దేశించని రీతిలో తాకింది. దీంతో ల్యాండర్ కాస్త పక్కకు ఒరిగినట్లు నాసా తెలిపింది. చంద్రుని దక్షిణ ధృవంలోని క్రేటర్(గోయి) మలాపెర్ట్ సమీపంలో ఒడిస్సియస్ గురువారం ఉదయం ల్యాండ్ అయింది. ఇంట్యూటివ్ మెషీన్స్(ఐఎమ్) అనే ప్రైవేట్ స్పేస్ కంపెనీ, నాసా సంయుక్తంగా ఒడిస్సియస్‌ను ఎలాన్‌మస్క్ స్పేస్ ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్‌లో చంద్రునిపైకి పంపాయి. ల్యాండ్ అయిన తర్వాత భూమికి సిగ్నల్స్ పంపేందుకు ఒడిస్సియస్ కొంత సమయం తీసుకుంది. అయితే ల్యాండింగ్ సమయంలో తలెత్తిన ఇబ్బందితో కాస్త పక్కకు ఒరిగినప్పటికీ ఒడిస్సియస్‌లోని అన్ని కమ్యూనికేషన్ వ్యవస్థలు చక్కగా పనిచేస్తున్నట్లు ఇంట్యూటివ్ మెషిన్స్ సీఈవో స్టీవ్ ఆల్టిమస్ తెలిపారు. ఒడిస్సియస్ ల్యాండ్ అయిన చోట నీరు గడ్డకట్టి మంచు రూపంలో ఉండటంతో భవిష్యత్తు పరిశోధనలకు ఇది ఒక లూనార్ బేస్‌గా పనికొస్తుందని సైంటిస్టులు భావిస్తున్నారు. అయితే ఈ ప్రాంతంలో చాలా గోతులుండటం వారిని కొంత కంగారు పెడుతోంది. ఒడిస్సియస్ భూమి నీడలోకి వెళ్లేముందు వారం రోజుల పాటు పరిశోధనలు సాగించి డేటా పంపనుంది.

## ఆప్‌కు భారుచా సీటు? 'అహ్మద్ పటేల్ వారసత్వాన్ని వృథా కానివ్వం'

**అహ్మదాబాద్:** కాంగ్రెస్ పార్టీ.. ప్రతిపక్షాల ఇండియా కూటమిలో భాగంగా పలు రాష్ట్రాల్లో సీట్ల పంపకంపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే.. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీతో సీట్ల సర్దుబాలు కొలిక్కి వచ్చిన విషయం తెలిసిందే. అదే విధంగా గురుజరాత్‌లో సైతం కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో సీట్ల పంపకాన్ని ఫైనల్ చేసింది. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ, ఆప్ పొత్తులో భాగంగా పోటీ చేయనున్నాయ. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు రెండు సీట్లను ఆఫర్ చేసింది. ఈ మేరకు ఇరు పార్టీలు అధికారికంగా ప్రకటించాయి. అయితే కాంగ్రెస్, ఆప్ పొత్తుపై పలువురు నేతలు స్పందిస్తున్నారు. తాజాగా అహ్మద్ పటేల్ కూతురు ముంతాజ్ పటేల్ ఎక్స్ ' ట్విటర్' వేదికగా స్పందించారు. 'భారుచా జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ కేడర్‌కు క్షమాపణలు తెలుపుతున్నా. కాంగ్రెస్, ఆప్ పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానం పొందలేక పోయాం. మీ నిరాశను నేను పంచుకుంటాను. మనమంతా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం. 45 ఏళ్ల అహ్మద్ పటేల్ వారసత్వాన్ని వృథా కానివ్వం' అని ఆమె తెలిపారు. గుజరాత్‌లో పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు కేటాయించింది. ఈ క్రమంలో మంతాజ్ ఖాన్ ఆ స్థానంపై ఆశపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంనే ఆమె తన జిల్లా కేడర్‌కు క్షమాపణలు చెప్పినట్లు చర్చ జరుగుతోంది. మరోవైపు.. అహ్మద్ పటేల్ కుమారుడు ఫైసల్ కూడా స్పందించారు. 'నేను మరోసారి కాంగ్రెస్ అధిష్టానాన్ని కలిసి మాట్లాడుతా. నామినేషన్ వేయడానికి ఇంకా చాలా సమయం ఉంది. గాంధీ కుటుంబం నా కుటుంబంతో సమానం. భారుచా లోక్‌సభ స్థానానికి సంబంధించి.. అహ్మద్ పటేల్ కుటుంబానికి ఉన్న సెంటిమెంట్‌ను అధిష్టానం అర్థం చేసుకుంటుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. 'పార్టీ నిర్ణయంపై కార్యకర్తలు, నేను సంతోషంగా లేము. ఈ నిర్ణయం తీసుకోకూడదని మేము కోరుకున్నాము. కానీ.. కాంగ్రెస్ హైకమాండ్ తీసుకుంది. కావున మేము దాన్ని అనుసరిస్తాం. పార్టీ నిర్ణయాన్ని నేను, కార్యకర్తలం అనుసరిస్తాం?' అని ఫైసల్ పేర్కొన్నారు.

## మోడీ గ్యారంటీ గట్టెక్కిస్తుందా...

హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ మరో వారం పదిరోజుల్లో వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. ఇక తెలంగాణలో ప్రధానంగా మూడు పార్టీల మధ్యే పోటీ కనిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఉత్సాహంలో కాంగ్రెస్ ఉంది. అదే స్ఫూర్తితో లోక్‌సభ ఎన్నికల్లోనూ 10 నుంచి 14 సీట్లు గెలవాలని వ్యూహరచన చేస్తోంది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నైరాశ్యంలో ఉంది. పార్లమెంటు ఎన్నికల్లో సిట్టింగు స్థానాల్లో అయినా గెలిచి పరువు నిలుపుకోవాలని భావిస్తోంది. ఇక జాతీయ పార్టీ బీఆర్ఎస్ 2019 ఎన్నికల్లో 4 స్థానాల్లో గెలిచింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 8 అసెంబ్లీ స్థానాల్లో గెలిచింది. ఈ నేపథ్యంలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 8 నుంచి 10 స్థానాలపై గురిపెట్టింది. దేశంలో మోదీని మరోసారి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. దక్షిణాదిలో కర్ణాటక, తెలంగాణలోనే ఆ పార్టీకి పట్టు ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాల్లో ఎక్కువ స్థానాలు సాధించాలని భావిస్తోంది. ఇప్పటికే విజయసంకల్ప యాత్ర పేరుతో ప్రచారం ప్రారంభించింది. మొత్తం ఐదు క్లస్టర్లుగా 17 లోక్‌సభ స్థానాలను విభజించుకుని యాత్ర కొనసాగిస్తోంది. మరోసారి మోదీని గెలిపిద్దాం అనే నినాదంతో యాత్రను కొనసపాగిస్తున్నారు. మోదీ క్రేజ్, అయోధ్య రామమందిరం ఈరెండే ప్రధాన అస్త్రాలుగా ప్రచారం సాగిస్తోంది. ఈ రెండే పార్టీకి మైలేజీ తెస్తాయని కమలనాథులు భావిస్తున్నారు.భారతీయుల 500 ఏళ్ల కలను సాకారం చేసిన నేతగా మోదీని జాతీయస్థాయిలో బీజేపీ ప్రమోట్ చేస్తోంది. అదే సమయంలో పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తోంది. ఈ రెండు అస్త్రాలతోనే తెలంగాణలో 8 నుంచి 10 సీట్లు కొల్లగొట్టాలని చూస్తోంది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ 4 ఎంపీ స్థానాల్లో విజయం సాధించింది. నాడు బీజేపీకి ఒక ఎమ్మెల్యే మాత్రమే ఉన్నాడు. ఇక ఇప్పుడు అసెంబ్లీలో సీట్లు, ఓట్లు పెరిగాయి. దీంతో ఈసారి రెట్టింపు స్థానాల్లో గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. రామ భక్తులను అయోధ్యకు తీసుకెళ్లడం, మోదీ ఫొటోలతో కూడాని కార్డులు ఇంటింటికీ పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలతో పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు.

# మేడారం మహాజాతర సరికొత్త రికార్డ్..

# జనం నుండి వనంలోకి సమ్మక్క

తెలంగాణలో మేడారం మహాజాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహిస్తున్న పూజారులు. గద్దెల వద్ద పూజలు నిర్వహించిన అనంతరం వన ప్రవేశం చేశారు. చిలుకలగుట్టకు సమ్మక్క, కన్నేపల్లికి సారలమ్మ?ను సాగనంపనున్నారు. దీంతో వనప్రవేశంకు మూడంచెల రోప్ పార్టీతో పోలీసులు భద్రతా ఏర్పాటు చేశారు పోలీసుల అధికారులు. డోలి వాయిద్యాలు, ఆదివాసి ఆచార సాంప్రదాయాలతో వన ప్రవేశం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దీంతో మేడారం జాతర చరిత్రలో సరికొత్త రికార్డ్ నెలకొంది. జాతరకు ముందు నెల రోజుల వ్యవధిలో 55 లక్షల మంది దర్శించుకున్నట్లు తెలిపారు అధికారులు.నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారని అధికారికంగా ప్రకటించింది ప్రభుత్వం. శని, ఆదివారాలు కలిపి మరో 10 లక్షల మంది దర్శించుకుంటారని భావిస్తోంది అధికార యంత్రాంగం. జాతర సక్సెస్?కు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు జిల్లా మంత్రి సీతక్క. నాలుగు రోజుల జాతరలో సమ్మక్క సారక్క దేవతలకు పలువురు ప్రముఖులు మొక్కులు తీర్చుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిలి సై సౌందర్ రాజన్, స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, అర్జున్ ముండాతో పాటు



రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, విప్ రాంచంద్రనాయక్ అమ్మవారిని దర్శించుకున్నారు. కేవలం తెలంగాణ నుంచే కాకుండా..ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వనదేవతలను దర్శించుకున్నారు. జాతరలో దోపిడీ దొంగలను పసిగట్టేందుకు ఏర్పాటు చేసిన బారి కమాండ్ కంట్రోల్ రూమ్ సత్ఫలితాలనిచ్చింది. ఉచిత బస్సు ప్రయాణం ప్రభావంతో ఈసారి భక్తులు సంఖ్య భారీగా పెరిగింది. 6 వేల బస్సులు నడిపినట్లు ఆర్టీసీ అధికారికంగా పేర్కొంది.జాతరలో తప్పిపోయిన 1280 మందిని బంధువుల చెంతకు చేర్చినట్లు అధికారులు తెలిపారు.

# ఎన్ఐసీ చేతుల్లో ధరణి!

-మొదటి పేజి తరువాయి

వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు




ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది.

కాగా, ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ)కి అప్పగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం ఆ పోర్టల్‌ను నిర్వహిస్తోన్న ప్రైవేటు ఏజెన్సీ కాలపరిమితి కూడా ముగియడంతో ఈ బాధ్యతలను ఎన్ఐసీకి అప్పగించనున్నట్టు తెలుస్తోంది. ఈ పోర్టల్ నిర్వహణ బాధ్యతలతో పాటు ధరణి ద్వారా వ్యవసాయ భూముల సమస్యల పరిష్కారంలోనూ వేగంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది.

లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని సీఎం చెప్పారు. సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

# కొంత మంది వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు

-మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుదుత్పత్తి ప్రారంభించే దిశగా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. వైటీపీఎస్‌లో కీలకమైన ప్రజాభిప్రాయసేకరణ కూడా పూర్తవడంతో పనులు వేగవంతం చేయాలని జెన్‌కో ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్ల పాలెంలో చేపట్టిన యాదాద్రి అల్ట్రా మెగా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్తు కేంద్రం' ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే వైటీపీఎస్ పనుల పురోగతిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటించి పరిశీలించారు. వైటీపీఎస్‌లో ఉన్నతాధికారులతో ముగ్గురు మంత్రులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ప్లాంటులో యూనిట్ల నిర్మాణం ఏ స్థాయిలో ఉంది? బొగ్గును తరలించడానికి రైల్వే ట్రాక్ నిర్మాణం పురోగతి, గతంలో చేసిన పనుల్లో బిల్లుల చెల్లింపులు, రానున్న కాలంలో జరగాల్సిన పనులు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో అక్రమాలు, ఇంకా ఎంత మందికి పరిహారం ఇవ్వాల్సి ఉంది.. తదితర అంశాలపై మంత్రులు జెన్‌కో అధికారులతో సమీక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ పవర్, రెనేవబుల్ ఎనర్జీ వైపు వెళు_ంటే గత పాలకులు థర్మల్ పవర్ వైపు దృష్టిసారించారని



మంత్రులు చెప్పారు. పలు కారణాలతో ఇప్పటికే జాప్యం చేయడం మూలంగా రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం పడిందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ప్లాంట్ లో ఉన్న స్కిల్ అండ్ స్కిల్డ్ కలిగిన వారికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. ప్లాంట్ కు అవసరమైన మెటీరియల్ సరఫరా, రైల్వే, రోడ్డు రవాణా వ్యవస్థలు శరవేగంగా అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైతే ప్రత్యేక పాలసీ తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గ్రీన్ పవర్ ప్రాజెక్టు పూర్తయి అందుబాటులోకి వచ్చేటప్పటికీ యాదాద్రి థర్మల్ స్టేషన్‌లో విద్యుత్ ఉత్పత్తి జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్లాంట్ పనులు చేపట్టిన ప్రభుత్వరంగ సంస్థ బీహెచ్ఈఎల్ తొలి దశ పూర్తి చేయకపోతే సంస్థకు చెడ్డ పేరు వస్తుందని విషయాన్ని ఆ సంస్థ అధికారులు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని భట్టి హెచ్చరించారు.

## తెలంగాణకు వర్ష సూచన



మరాట్వాడా నుంచి కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు ఉపరితల ఆవర్తనం, దానికి అనుబంధంగా ఉపరితల ద్రోణి కొనసాగుతున్నాయి. దీని ప్రభావంతో తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నేటి నుంచి ఫిబ్రవరి 26 వరకు వర్షాలు పడతాయని తెలిపింది. ఫిబ్రవరి 24న కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఫిబ్రవరి 25న ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వివరించింది. ఫిబ్రవరి 26న ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలంగాణ విభాగం వెల్లడించింది.

## వీఐపీల డ్రైవర్లందరికీ ఫిట్ నెస్ పరీక్షలు

-మొదటి పేజి తరువాయి



వివరించారు. డ్రైవింగ్ నైపుణ్యం లేని వారిని విధుల్లో పెట్టుకోవద్దని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాజకీయ నేతలకు పొన్నం ప్రభాకర్ సూచించారు.వీఐపీల దగ్గర ఉన్న డ్రైవర్స్‌కు ఫిట్‌నెస్ టెస్ట్ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి పొన్నం మీడియా చిట్ చాట్‌లో మాట్లాడారు. 'మహాలక్ష్మి కింద కండక్టర్లు అనవసరంగా టికెట్లు కొడితే.. పట్టుబడితే చర్యలు తీసుకుంటాం. గతంలో రెగ్యులర్‌గా 44 లక్షల ప్రయాణాలు ఉంటే.. ఇప్పుడు 55 లక్షలకు పైగా ఉంది. ఆటోవాళ్లకు రూ. 12 వేల హామీ ఇచ్చాం.. నెరవేరుస్తాం. ఆటోలు కొనుగోలు పెరిగింది, ఆటోలకు నష్టం ఉంటే కొత్తవి ఎందుకు కొంటారు?. కుల గణనపై అధికారులకు శిక్షణ ఇస్తాం. బిహార్‌లో 2.5 లక్షల మంది అధికారులను కేటాయించి ఒకొక్కరికి 150 ఇల్లు ఇచ్చారు. ఇక్కడ కూడా ఇళ్లను బట్టి.. అధికారులను నియమిస్తాం. నోడల్ ఆఫీసర్‌గా బీసీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఉంటుంది. కవితకు సీబీఐ నోటీసులు వాయిదాల పద్ధతిలో వస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయి, అందుకే మళ్లీ కొత్త డ్రామా' అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## 'హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్యమా?'




**హైదరాబాద్:** తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది అని కాంగ్రెస్ చెప్తోందని, నిజంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలు, ఎదురిస్తే కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మండిపడ్డారు. ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'జర్నలిస్ట్ శంకర్‌పైన దాడి చేసి హత్య చేసే ప్రయత్నం చేశారు. సాయి రామ్ రెడ్డి హస్తినాపురం కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కి చెందిన అనుచరుడు. పథకం ప్రకారం శంకర్‌ను చంపాలని చూశారు. గొడవపడినట్టు ఇద్దరు మహిళలను పెట్టి పథకం ప్రకారం చేశారు. పాశవికంగా శంకర్‌పై దాడి జరిగింది. ఈ దాడిని అందరూ ఖండించాలి. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?. అక్షరంతో ప్రశ్నిస్తే అయుధంతో దాడులు చేస్తారా?. హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్యమా?'అని బాల్క సుమన్ ప్రశ్నించారు.

తెలంగాణలో ఎమర్జెన్సీని తలపిస్తోంది: క్రాంతి మాజీ ఎమ్మెల్యే

'ఇది ప్రజా పాలన లాగా లేదు, ప్రతీకారంతో జరుగుతున్న పాలన లాగా కనిపిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రమేయం లేకుండా తెలంగాణ వచ్చిందనే ప్రతీకారం ఉన్నట్టు ఉంది. అనేక మందిపై కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజలు ఇలాంటి దాడులు గమనించాలి. ప్రజలకు సుపరిపాలన అందించే ఉద్దేశ్యం లేదు. ఇలాంటి దాడులను ఖండిస్తున్నాం'అని క్రాంతి మండిపడ్డారు.

## తుది దశకు అభ్యర్థుల జాబితా!..

## ఢిల్లీకి తెలంగాణ బీజేపీ నేతలు




**ఢిల్లీ:** బీజేపీ హైకమాండ్ తెలంగాణపై మరోసారి ఫోకస్ పెట్టింది. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలోనే నేడు ఢిల్లీలో బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ తర్వాత అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. దీంతో, రాష్ట్ర బీజేపీ నేతలు హస్తినకు బయలుదేరారు. కాగా, బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జేపీ నడ్డా తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై చర్చించనున్నారు. ఇక, లోక్‌సభకు అభ్యర్థుల ఎంపిక చివరి దశకు వచ్చినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా 17 ఎంపీ స్థానాల్లో సగం సీట్లకు అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. బీజేపీ గెలిచిన నాలుగు ఎంపీ సీట్లలో మూడింటిలో సిట్టింగ్ ఎంపీలను బరిలోకి దింపడంతో పాటు (ఆదిలాబాద్ మినహా), చేవెళ్ల, మహబూబ్‌నగర్, మల్కాజిగిరి, భువనగిరి, మెదక్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. నేడు దాదాపు ఒక్కొక్క అభ్యర్థిని ఫైనల్ చేయనుంది. ఇక, ప్రతీ నియోజకవర్గం నుంచి ముగ్గురు అభ్యర్థుల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఇక, బీజేపీ కీలక భేటీ నేపథ్యంలో రాష్ట్ర నేతలు ఢిల్లీకి బయలుదేరారు. రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్, లక్ష్మణ్, డీకే అరుణ హస్తినకు పయనమయ్యారు. కాగా, అభ్యర్థుల ఎంపికపై వీరు అధిష్టానంలో తుది చర్చలు జరుపనున్నారు. మార్చి రెండో వారంలో అభ్యర్థుల ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## సంపాదకీయం

# ఎల్‌నినోతో భారత్‌లో కరవు తప్పదా?

పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో ఏర్పడింది. ఈ విషయాన్ని ప్రపంచ వాతావరణ సంస్థ ప్రకటించగా దీని ప్రభావం వల్ల లాటిన్ అమెరికా దేశాలతో పాటు ఇతర దేశాల్లో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి.వాతావరణంపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రుతుపవనాల రాకకు ఇంకా మూడు నెలల సమయం వున్నప్పటికీ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో ఒక రకమైన కాలానుగుణ మార్పు. ఈ ఎల్‌నినో వల్ల శీతాకాలాలు కూడా వెచ్చగా ఉంటాయి. వర్షం లేకుండా వేసవి కాలం మరింత వేడిగా మారనుంది. ఇక అవి మాత్రమే కాదు, దాని వల్ల రుతుపవనాలు కూడా బలహీనంగానే ఉన్నాయి. గత 20 ఏళ్లలో సంభవించిన కరవులన్నీ ఎల్‌నినో సంవత్సరాల్లోనే సంభవించాయని ఎంకె గ్లోబల్ పరిశోధనా నివేదిక చెబుతోన్న క్రమంలో ఈ సంవత్సరం వ్యవసాయోత్పత్తులు తక్కువగా ఉండవచ్చని అంటున్నారు. ఈ క్రమంలో ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని పరిశోధన నివేదికలు హెచ్చరిస్తున్నాయి. అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ గత ఏడాది జూన్ నుంచి డిసెంబర్ మధ్య ఎల్‌నినో ప్రభావం 55 నుండి 60 శాతం వరకు ఉంటుందని అంచనా వేసింది. ఎల్‌నినో, లానినా అనేవి వాతావరణ పరిస్థితులకు సంబంధించినవి అనే సంగతి చాలా మందికి తెలుసు. కానీ అవి నిర్దిష్టంగా ఎందుకు ఏర్పడుతాయనే విషయం చాలా మందికి తెలియదు. నిజానికి శాస్త్రవేత్తలకు కూడా పూర్తిగా వీటి గురించి క్లారిటీ లేదనడం అతిశయోక్తి కాదు. ఎల్‌నినో అంటే వర్షాభావ పరిస్థితి కాగా, లానినా అంటే విపరీతంగా వర్షాలు కురిసే పరిస్థితి అనే ఒక్క మాటలో చెప్పే వివరణ.ఎల్‌నినో అంటే పెరూ తీరంలో ప్రతి 3 నుంచి 5 సంవత్సరాలకోసారి పసిఫిక్ జలరాశి అనూహ్యంగా వేడెక్కే స్థితి. ఎల్‌నినో అనేది ఒక స్పానిష్ (లాటిన్) పదం. లాటిన్ భాషలో ఎల్‌నినో అంటే క్రీస్తు శిశువు జననం. దీని కారణంగా భారత, ఆగ్నేయ ఆసియా దేశాల్లో రుతుపవన వ్యవస్థ దెబ్బతిని వర్షపాత పరిమాణం తగ్గుతుంది. గత మూడేళ్ళుగా పసిఫిక్‌పై వరుసగా లానినో పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ లానినో గత ఏడాది సెప్టెంబర్‌తో పూర్తయిపోయింది. ఇప్పుడు ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో భారత్‌లోకి ప్రవేశించే నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే తక్కువ వర్షపాతాన్ని ఇచ్చే అవకాశం ఉన్నట్టు నిపుణులు చెబుతున్నారు. ఈ ఎల్‌నినో 2027 వరకు కొనసాగుతుందని ఐరాస వాతావరణ విభాగం హెచ్చరించింది. దీని వల్ల భారత్ సహా చాలా దేశాల్లో కరవు పరిస్థితులు ఏర్పడవచ్చని, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతాయని హెచ్చరించింది.ఎల్‌నినో పరిస్థితి ఎన్నడూ ఒకేలా ఉండదు. ప్రతి ఎల్‌నినో విభిన్నమైందే. ఒక్కోటి ఒక్కోలా ప్రభావం చూపుతుంది. ఎల్‌నినోతో వరదలు, కరవులు సంభవించడమే కాదు వాతావరణం వేడెక్కడం మరో సమస్య. పసిఫిక్ ఉపరితలం అధికంగా వేడెక్కడం వల్ల వాతావరణంలోకి పెద్ద మొత్తంలో శక్తి విడుదలవు తుంది. ఫలితంగా తాత్కాలికంగా ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఎల్‌నినో సమయంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడానికి కారణమిదే. భూతాపం పెరుగుతున్న నేపథ్యంలో ఇది నిజంగా కలవరం కలిగించేదే. ఎల్‌నినో ఏర్పడినప్పుడు పగడపు దీవులకు తీవ్రనష్టం వాటిల్లుతుంది. 1998లో ఏర్పడిన ఎల్ నినో కారణంగా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 16% పగడపు దీవులు నశించాయని అంచనా. 2015- 16లో వచ్చిన ఎల్‌నినో సమయంలో ప్రపంచ వ్యాప్తంగా 75 -99 శాతం పగడాలు నశించాయి. ఎల్‌నినోతో కార్చిచ్చులు చెలరేగడం ఎక్కువవుతాయి. మహాసముద్రాలు వేడెక్కడం వల్ల నైరుతి రుతుపవనాల కదలికలు మందగించవచ్చు. ఫలితంగా వర్షాలు పడటం తగ్గుతుంది. గతంలో ఎల్‌నినో సంభించినప్పుడు కొన్నిసార్లు తీవ్ర క్షామం ఏర్పడింది. దీంతో పంటలకు నష్టం కలిగింది. ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది. దేశంలో 2001- 20 మధ్య కాలంలో ఎల్‌నినో సంవత్సరాలను ఎదుర్కొంది. వీటిలో నాలుగు ఎల్‌నినో సంవత్సరాల్లో కరవు ఏర్పడింది. దీర్ఘకాల సగటు వర్షపాతంలో 90% తక్కువగా వర్షాలు కురిశాయి. ఈ సంవత్సరాల్లో ఖరీఫ్‌లో పంట దిగుబడి 16%, 8%, 10%, 3% చొప్పున తగ్గాయి. ద్రవ్యోల్బణానికి దారితీశాయి. దేశ వార్షిక ఆహార సరఫరాలో సుమారు సగం వాటా ఖరీఫ్ కాలంలో పండిన పంటలదే. ఎల్‌నినో ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ నమూనాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది సాధారణంగా ఆస్ట్రేలియాలో కరవు, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లో వరదలు, అట్లాంటిక్ మహాసముద్రంలో పెరిగిన హరికేన్ కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉంటుంది. భారతలో ఎల్‌నినో దశలు సాధారణంగా, సాధారణం కంటే పొడిగా ఉండే నైరుతి రుతు పవనాలతో సంబంధం కలిగి ఉంటాయి. దేశ వ్యాప్తంగా వేడి గాలులు, కరవులు పెరిగాయి. వాతావరణంపై ఇటువంటి ప్రభావాలు పంటలు, పశువులకు నష్టం కలిగించవచ్చు. ఆహార కొరత, ద్రవ్యోల్బణం ఇవన్నీ భారత దేశ ఆర్థిక వ్యవస్థపై పరోక్షంగా ప్రభావం చూపుతాయి.ఎల్‌నినో పరిణామాలను ట్రాక్ చేయడానికి వాతావరణ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించడం, ముందస్తు ఉపశమన చర్యలు తీసుకోవడం, కరవు, హీట్‌వేవ్‌లు, ఇతర వాతావరణ పరిస్థితులను ఎదుర్కోవడానికి ఆకస్మిక ప్రణాళికలను అభివృద్ధి చేయడం, కొరతను ఎదుర్కొనే అవకాశం ఉన్న ప్రాంతాలకు ఆహారం, నీటిని పంపిణీ చేయడం, సంబంధిత నష్టాలు, సంసిద్ధతపై ప్రజలకు అవగాహన కల్పించడం భారత దేశం ఎల్‌నినోకు సిద్ధం కావడానికి కొన్ని మార్గాలు. ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాల మధ్య విస్తరించి ఉండే పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడే ప్రత్యేక సముద్ర పవనాలు ఈ ఎల్‌నినో, లానినాలకు కారణం అవుతాయని అంచనా. పసిఫిక్ మహాసముద్రంలో, సాధారణ పరిస్థితుల్లో, గాలులు భూమధ్యరేఖ ద్వారా పశ్చిమంగా వీస్తాయి. అలా జరగడం వలన దక్షిణ అమెరికా నుండి వెచ్చని నీరు ఆసియా వైపు వస్తుంది. సముద్రపు లోతుల నుండి పైకి వచ్చే చల్లటి నీరు వెచ్చని నీటితో ప్రవహించే ఖాళీ స్థలాన్ని నింపుతుంది. అలాంటి ప్రాసెస్‌ను అప్‌వెల్లింగ్ అంటారు. ఎల్ నినో సహా లానినా ఈ పరిణామాన్ని నాశనం చేస్తాయి. మన దేశానికి లానినా ప్రభావం మంచిసూచన, అదే ఎల్‌నినో ప్రభావం ఉంటే జూన్ అక్టోబర్ మధ్య భారత దేశంలో రుతుపవనాలు ప్రభావితమవుతాయని అంటున్నారు.

# విషాదం మిగిల్చిన యుద్ధం



24 ఫిబ్రవరి 2022న 4.4 కోట్ల జనాభా కలిగిన ఉక్రెయిన్‌పై రష్యా ముప్పేట దాడితో ప్రారంభమైన భీకర యుద్ధం గత ఏడాదిగా కొనసాగుతూనే ఉన్నది. ఇరుపక్షాలు అపార ఆస్తి, ప్రాణ నష్టాలను చవిచూస్తూనే ఉన్నాయి. యుక్రెయిన్ దేశంలో యుద్ధం మిగిల్చిన విధ్వంసంతో 138 బిలియన్ యూయస్ డాలర్ల మౌళిక సదుపాయాలు బుగ్గిపాలు కావడం, లక్షల మంది పౌరులు నిరాశ్రయులు కావడం, శరణార్థులుగా పొరుగు దేశాలకు/ప్రాంతాలకు వలసలు వెళ్లడం జరుగుతున్నది. ఈ భీకర యుద్ధంలో దాదాపు 3 లక్షల వరకు రష్యన్ సైనికులు క్షతగాత్రులు కాగా దాదాపు 60,000 మంది మరణించడం జరుగగా, ఉక్రెయిన్ పక్షాన 1.2 లక్షలకు పైగా సైనికులు గాయపడడం/మరణించడం, 70,000లకు పైగా పౌరులు కూడా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రారంభించిన ఏకపక్ష యుద్ధంతో ఉక్రెయిన్ పక్షాన యూయస్, యూరొప్ పశ్చిమ దేశాలు నిలుస్తూ అన్ని రకాలుగా ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి సహాయం చేస్తూ రష్యా దాడిని గత ఏడాది కాలంగా నిలువరించడంలో దోహదపడుతూ ఉన్నారు. ఈ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం, ఆహార అభద్రత, ఇంధన కొరత, పర్యావరణ విచ్ఛిన్నం, ఆర్థిక సంక్షోభం లాంటి సమస్యలు ఉత్పన్నం కావడం జరుగుతున్నది.

ఉక్రెయిన్ రష్యా యుద్ధానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా 23 ఫిబ్రవరి 2023 నిర్వహించిన 193- సభ్యత్వం కలిగిన ఐరాస 11వ అత్యవసర ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో రష్యా దాడిని ఖండిస్తూ యుద్ధం ముగియడానికి రష్యా బలగాలు బేషరతుగా సత్వరమే వెనక్కి తగ్గాలని కోరుతూ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో 141 దేశాలు యుద్ధ అంతానికి రష్యా బేషరతుగా, వెంటనే వెనక్కి తగ్గాలని కోరగా తీర్మానించగా, 07 దేశాలు (బెలారస్, కొరియా, ఎరిట్రియా, మాలి, నికార్‌గువా, రష్యా, సిరియా) వ్యతిరేకించగా, 32 దేశాలు ఓటింగుకు హాజరు కాలేదు. ఓటింగుకు హాజరు కాని దేశాల్లో ఇండియా, చైనా లాంటి దేశాలు ఉండడం విశేషం. ఓటింగుకు దూరంగా ఉన్న ఇండియా కూడా యుద్ధం త్వరగా అంతం కావాలని ఇరుపక్షాలను కోరడం మనకు తెలుసు. ఈ ఐరాస తీర్మానానికి ఎలాంటి చట్టబద్దత లేనప్పటికీ అధిక దేశాలు యుద్ధ ముగింపును కోరుకుంటున్నట్లు తెలుస్తున్నది.

భద్రతా మండలిలో రష్యా, చైనా లాంటి దేశాల వీటో పవర్‌తో యుద్ధ అంతానికి ఐరాస ప్రయత్నాలు నిర్వీర్యం అవుతున్నాయి. పుతిన్ పుర్రెలో తిరిగిన దాడి పురుగు కారణంగా ఉక్రెయిన్‌ను ఆక్రమించాలనే దుస్సాహసానికి వ్యతిరేకంగా యుద్ధం ఏడాది కాలంగా కొనసాగడం, ఉక్రెయిన్ ప్రతిఘటనకు (యూయస్, యూరొప్ దేశాలు చేయూతనిస్తూ) రష్యా బలగాలు అపార నష్టాలను చవిచూడడం, దిక్కుతోచని దుస్థితిలో రష్యా యుద్ధం కొనసాగించడం జరుగుతున్నది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని సమర్థించుకుంటున్న అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ ఈ యుద్ధం కొనసాగడానికి అమెరికా నేతృత్వంలోని పశ్చిమ దేశాలే కారణమని, తమ భూభాగాలను పొందడానికి మాత్రమే ఈ పోరాటం చేస్తున్నామని వాదిస్తున్నారు. మా పోరాటంలో మా మిత్రుడైన చైనా కూడా తమ వైపు నిలబడి చేయూతను ఇస్తున్నట్లు తెలుపుతున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో ఎన్నటికీ మాస్కో గెలవడం అసాధ్యమని యూరొప్ దేశాలు రష్యాను హెచ్చరిస్తున్నాయి.

కొద్ది రోజుల్లో/వారాల్లో ముగియవచ్చనుకున్న యుద్ధం వీరోచిత ఉక్రెయిన్ ప్రతిదాడులతో ఏడాది పాటు కొనసాగడం, అపార నష్టాలను ఇరు దేశాలు చవిచూడడం, ప్రపంచ దేశాలు పలు తీవ్ర ప్రభావాలను ఎదుర్కోవడం జరుగుతున్నది. పుతిన్, జెలెన్స్కీలు వెనక్కి తగ్గకుండా సై అంటే సై అంటూ కాలుదువ్వడం, యుద్ధాన్ని భీకర స్థాయిలో కొనసాగించడం చూస్తున్నాం. ఉక్రెయిన్ గెలిస్తే అంతర్జాతీయ వేదికల్లో రష్యా ప్రాబల్యం తగ్గడం, రష్యా గెలిస్తే నాటో కూటమితో కొత్త వివాదాలు తలెత్తే అవకాశమే కాకుండా మరికొన్ని యుద్ధాలను ప్రపంచం చూడవచ్చని ఊహిస్తున్నారు. అమెరికా మిత్రదేశాలు అందిస్తున్న ఆయుధాలు, టెక్నాలజీ, ఆర్థిక సహాయంతో ఉక్రెయిన్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నది. ఈ సహాయం ఎన్ని రోజులు దొరుకుతుందో తెలియదు. ఎంతటి సమస్యలను అయినా ప్రజాస్వామ్యయుత చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని, ప్రపంచ దేశాలతో పాటు ఐరాస కూడా ఈ దిశగా ఇరుపక్షాలను అంగీకరింపజేసి, మధ్యేమార్గంగా రాజీ కుదిర్చి ప్రపంచ శాంతి స్థాపన దిశగా పటిష్ట అడుగులు చేయాలని పౌర సమాజం కోరుకుంటున్నది. అలసిన ఆర్థికంగా చితికి పోయిన ఇరుదేశాలు నేడు యుద్ధ అంతానికి మార్గాలను వెతికి పోరుకు చరమ గీతం పాడాలి. ఈ రెండు దేశాల కృపక్షాన నిలిచిన దేశాలు కూడా సంధి ద్వారాలను వెతకాలి. ఉక్రెయిన్ జెలెన్స్కీ, రష్యా పుతిన్‌లు యుద్ధ గాయాలకు లేపనాలద్దుతూ మానవీయ కోణంలో పరిష్కారాలను శోధించాలి. యుద్ధాలు ఎన్నటికీ మారణహోమ గుండాలని గత యుద్ధ చరిత్రలు ఘోషిస్తున్నాయి.

# మన జైళ్లు భద్రం కాదా?




ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో కేంద్ర కారాగారంలో 63 మంది ఖైదీలకు ఎయిడ్స్ మహమ్మారి సోకడంతో భారత దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ సమాచారం దావానంలా వ్యాపించడంతో దేశ పౌరులు నిర్ఘాంతపోయారు. దీంతో మరోసారి మన దేశంలోని జైళ్లలో శిక్ష అనుభవించే ఖైదీల స్వేచ్ఛకు భంగం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. లక్నోలో తలెత్తిన సంఘటనతో జైళ్ల భద్రతపై నీలినీడలు కమ్ముకున్నాయి. అత్యంత కట్టుదిట్టమైన భద్రత, కనీసం చీమను కూడా బయట నుంచి రానివ్వని అత్యంత దుర్భేద్యంగా ఉండే జైల్లో ఏకంగా 63 మంది ఖైదీలకు ఎయిడ్స్ నిర్ధారణ కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎయిడ్స్ బారినపడ్డ రోగులను పరీక్షించిన ప్రత్యేక వైద్యులు వారిలో హెచ్ఐవి వైరస్ పాజిటివ్ ఉన్నట్టుగా గుర్తించారు. దీంతో జైలు అధికారులే కాదు.. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉలిక్కిపడింది. వెంటనే ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించడంతో పాటు జైలర్‌పై చర్యలకు కూడా ఆదేశాలు చేసింది. వాస్తవానికి గత ఏడాది సెప్టెంబరులో జైల్లోనే ఒక ఖైదీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. దీంతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినప్పుడు తొలిసారి ఎయిడ్స్ నిర్ధారణ జరిగినట్లు తెలిసింది. అయితే ఈ సంఘటనను గుట్టు చప్పుడు కాకుండా అధికారులు వ్యవహరించారు. అనంతరం జైలులోని ఇతర ఖైదీలకు కూడా పరీక్షలు నిర్వహించారు.

ఆ పరీక్షల్లో అందరూ ఆశ్చర్య పోయేలా 36 మందికి వైరస్ సోకినట్టు గుర్తించారు. తర్వాత కిట్స్ కొరత కారణంగా పరీక్షలు ఆపేశారు. ఇప్పుడు గత వారంలో ఒక రోగి ఆరోగ్య పరిస్థితి విషమం కావడంతో మరోసారి పరీక్షలు నిర్వహించారు. దీంతో ఒళ్లు గగుర్పొడిచేలా దాదాపు 63 మంది ఖైదీలు మహమ్మారి బారిన పడినట్లు బహిర్గతమైంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉండే కారాగారంలో శిక్ష అనుభవించే ఖైదీలకు ఎయిడ్స్ సోకడం, అది తీవ్రంగా వ్యాప్తి చెందడం వెనుక భారీ కుట్రలే కనిపిస్తున్నాయి. దీనిని బట్టి కారాగారంలో తరచూ వ్యాధి నిరోధక పరీక్షలు నిర్వహించడం లేదనే వాదన వినిపిస్తోంది. వారికి క్రమం తప్పకుండా పరీక్షలు చేస్తున్నారా లేదా అనే సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవించే ఖైదీలకు వారానికోసారి ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు నివేదికలు రూపొందించాలి. అది వారికి కల్పించిన పౌరహక్కు. కానీ లక్నోలో జరిగిన సంఘటనలు పరిశీలిస్తే అక్కడి జైలు అధికారులు వాటిని తుంగలో తొక్కి నిబంధనలు ఉల్లంఘించారు. ఫలితంగా 63 మంది దేశ పౌరుల ఆరోగ్యాన్ని కాలరాశారు. వెనుకబడిన దేశాల్లో తరచూ ఇలాంటి వార్తలను వింటుంటాము. కానీ మన దేశంలో ఇలాంటి ఘటనలు మానవాళిపై మాయని మచ్చలా కనిపిస్తోంది. జైలు అధికారులు ఈ వ్యవహారంపై నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు వ్యాధి బారినపడ్డారు. లక్నో సంఘటనపై జైలు అధికారులు చెబుతున్న వాదన భిన్నంగా ఉన్నాయి. ప్రస్తుతం ఎయిడ్స్ సోకిన 63 మంది రోగులు మద్యం, సిగరెట్లు, ఇతరత్రా అలవాట్లకు బానిసలయ్యారని అందుకే వారికి ఎయిడ్స్ సోకిందని అంటున్నారు. పైగా వీరు జైల్లోకి వచ్చే ముందే ఎయిడ్స్ లక్షణాలతో వచ్చారని తెలిపారు. జైలు ప్రాంగణం వెలుపల కలుషితమైన సిరంజీలను ఉపయోగించడం వల్లే ఈ ఖైదీలు వైరస్‌కు గురయ్యారని తెలిపారు. కానీ, వైద్యుల వాదన మరోలా ఉంది. మదక ద్రవ్యాలు లేదా మద్యం, సిగరెట్లకు బానిస అయిన వారిలో ఊపిరితిత్తులు, కిడ్నీలు, కాలేయ వ్యాధులు మాత్రమే వస్తాయని ఇలా.. ఎయిడ్స్ సోకే అవకాశం లేదని అంటున్నారు. అసలు జైలు అధికారులు చెబుతున్న వాదనను పరిగణలోకి తీసుకుంటే కారాగారంలో శిక్ష అనుభవించే ఖైదీలకు మద్యం, సిగరెట్లు ఎక్కడ నుంచి సరఫరా అవుతున్నాయి, వారికి ఎవరు సరఫరా చేస్తున్నారు, జైల్లో కనీసం కల్పించే భద్రత ఇదేనా అనే ప్రశ్నలు ఉత్పన్నంకాక మానవు. మహమ్మారి భయానకంగా వ్యాప్తి చెందే వరకూ సిబ్బంది చేష్టలుడిగి ఎందుకు చూస్తున్నారనే ప్రశ్నకు సమాధారం రాబట్టాల్సిన అవసరం ఉంది.

కలుషితమైన సిరంజీలు వాడకం గురించి జైలు అధికారులకు అవగాహన కొరవడిందా లేదా ప్రేరేపిత చర్యల వల్ల ఇలాంటి దుష్పరిమాణాలు సంభవించాయా అనేది విచారించతగిన విషయం.ఏదైనా దీన్ని బట్టి జైళ్లలో ఉండే వ్యక్తి స్వేచ్ఛ హరించినట్లే అవుతుందని అభిప్రాయపడవచ్చు. ఇదిలావుంటే.. ఈ పరిస్థితిపై రాజకీయ దుమారం రేగకముందే యోగి ఆదిత్య నాథ్ ప్రభుత్వం ఎయిడ్స్ సోకిన ఖైదీలకు లక్నోలోని ఓ ఆసుపత్రిలో రహస్య చికిత్స ప్రారంభించినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. హెచ్ఐవి సోకిన ఖైదీల సంఖ్య గణనీయంగా పెరిగినప్పటికీ ఎలాంటి మరణాలు సంభవించకపోవడం గమనార్హమని అధికార పార్టీ బిజెపికి చెందిన ఓ ఎంఎల్ఎ కూడా దీనిపై తాజాగా వ్యాఖ్యానించారు. మొత్తానికి జైళ్లలోనూ ఎయిడ్స్ సోకడం పట్ల దేశ వ్యాప్తంగా జైళ్లలో పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సంఘటనపై కేంద్ర ఆరోగ్య సంస్థతో పాటు డబ్ల్యుహెచ్ఓ సుమోటోగా కేసు నమోదు చేయాలి. దీనికి సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన జైలు అధికారులుపై సత్వరమే చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉంది. వ్యక్తి స్వేచ్ఛకు భంగం వాటిల్లేలా ప్రవర్తించిన జైలు అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకోవాలి. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# శివనామస్మరణ"తో మార్మోగిన నల్లగుట్ట





**ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివ పూజా మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే**

**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** గాజులరామారం 125-డివిజన్ నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికార్జున దేవస్థానం (చిన్న శ్రీశైలం) ఆవరణలో దూదిమెట్ల సోమేశ్ యాదవ్ శివ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివ పూజా మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ శివుడి ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదని, ఆ దేవదేవుడి కరుణా కటాక్షాలతో గత 23 సంవత్సరాలుగా నిర్విరామంగా శివ మహా పడిపూజ కార్యక్రమం ఇంతటి వైభవోపేతంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమని, ఆ దేవదేవుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం అడిగిన వెంటనే దేవాలయ అభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవస్థానం (చిన్న శ్రీశైలం) వ్యవస్థాపక ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్ సత్కరించగా దేవాలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**వాస్తవ నేస్తం,ముథోల్:** బాసరలో చదువుల తల్లి కొలువుదీరిన చదువుల తల్లి జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకం, అర్చన విశేష పూజలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శించుకుంటున్నారు. చిన్నారులకు తల్లిదండ్రులు అక్షర శ్రీకార పూజలు చేయించారు. భక్తుల రద్దీతో ఆలయం కిటకిటలాడింది.

## ఉరేసుకొని మత్స్యకారుని ఆత్మహత్య



**వాస్తవనేస్తం,ముథోల్:** భైంసా మండలంలోని కామోల్ గ్రామానికి చెందిన మత్స్యకారుడు దేవన్న (60) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత వారం రోజుల క్రితం ఇంట్లో నుంచి చేపలు పట్టడానికి సుద్దవాగుకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు వాగు వద్ద వెతకడంతో శనివారం చెట్టుకి ఉరేసుకొని ఉన్నట్లు గుర్తించారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**వాస్తవ నేస్తం,ముథోల్:** అప్పుల బాధతో రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం ముథోల్ మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై సాయి కిరణ్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన హంగిరిగొల్ల రాము (38) తనకున్న రెండున్నర ఎకరాల భూమిలో పత్తి, సోయా సాగు చేశాడు. ఆశించిన దిగుబడి రాకపోవడంతో పంటలకు తెచ్చిన అప్పులను ఎలా తీర్చాలనే ఆవేదనకు గురై ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు గారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు నేడు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదే విదంగా నిజాంపేట్ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్ ఎమ్మెల్సీ ని కలిసి వివాహ వేడుకకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను నేడు దర్శించుకుని 80 కేజీల బంగారం (బెల్లం) తులాభారాన్ని సమర్పించిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరానని తెలిపారు. కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభ

**ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలి నీలం మధు ముదిరాజ్**

**సమ్మక్క సారక్కకు ప్రత్యేక పూజలు**

**సీతారామ,ఆంజనేయ స్వాముల ధ్వజస్తంభ ప్రతిష్టకు రూ.5 లక్షల విరాళం**

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభ నిలబంటుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని లింగమయ్య కాలనిలో నిర్వహించిన శ్రీ సీతారామ స్వామి, ఆంజనేయ స్వాముల ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన దేవాలయ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం అందించారు. అనంతరం అమీన్ పూర్ మున్సిపాల్టీ పరిధిలో నిర్వహిస్తున్న సమ్మక్క సారక్క జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వనదేవతలుగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారక్క జాతరను అమీన్ పూర్ లో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ప్రతి రెండేండ్లకు ఒక సారి భక్తి శ్రద్ధలతో ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలలో పాల్గొంటే అనుకున్న మొక్కులు తీరుతాయని భక్తులు బావిస్తారని తెలిపారు. భక్తుల కొంగు బంగారంలా నిలుస్తున్న సమ్మక్క సారక్క ఆశీస్సులుప్రజాలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్,సదర్ మల్లేష్, తిరుమల రెడ్డి,కుమార్, వీరేష్, శివా, శ్రీనివాస్,రవీందర్ రెడ్డి,రమేష్, కాలనీవాసులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం

**వాస్తవ నేస్తం,వైరా:** చెరువుగట్టు అలుగుల వద్ద వెలసిన దాసాంజనేయ స్వామి నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మాఘ మాస పాడ్యమి ఆదివారం ఉదయం 10.30 నిమిషాలకు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించునున్నట్లు ఆలయ పూజారి ఆదిత్య శర్మ మరియు శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు ఆదివారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజా కార్యక్రమాలు 9 గంటలకు హనుమాన్ చాలీసా వాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం 12:30 మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కావున భక్తులు ఎల్లరు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించి మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వహకులు తెలిపారు.



# శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలోఎమ్మెల్యే అనిల్ జాదవ్.



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండల కేంద్రంలోని శివాలయంలో లోక కళ్యాణార్థం కీర్తిశేషులు మిట్టపల్లి రాజమ్మ రాజయ్య దంపతుల మనవలు మనమరాలు కలిసి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని శనివారం ఘనంగా జరిపించారు. తెల్లవారుజామున మహా రుద్రాభిషేకం, మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. గురుదాస్ మిట్టపల్లి శంకరయ్య రచించిన హరి పాఠము తెలుగు పుస్తక మూడవ ముద్రనను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చిన్నారుల శివపార్వతుల వేషధారలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం లో బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బేత రమేష్, మాజీ సర్పంచ్ జాదవ్ సునీత , నాయకులు రమేష్, తిరుమల గౌడ్, రవి నాయక్, పిఎస్సిఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, భీం రావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో సవారి బంగ్లా దగ్ధం



**వాస్తవ నేస్తం,బజార్హత్నూర్:** మండలంలోని చందు నాయక్ తండ గ్రామపంచాయతీలో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా విద్యుత్ షాక్ సర్క్యూట్ తో సవారి బంగ్లా దద్ధమైంది. బంగ్లాలో ఉన్నటువంటి పీర్ల వెండి బంగారు ఆభరణాలు వస్త్రాలు, సవారి బంగ్లా పక్కనే ఉన్న రెండు ఆటోలు ఒక మోటార్ సైకిల్ దగ్ధమైంది. ఇలా ఆకస్మికంగా తమ వాహనాలు కాలిపోవడంతో బాధితులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. తమను బాధితులు కోరుతున్నారు. దగ్ధమైన ఆస్తి సుమారు రూ.8 లక్షల వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు, గర్భిణీలతో మాట్లాడి ఆసుపత్రిలో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు నిర్లక్ష్యం వహించకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్ కి సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ జాదవ్ సునీత, మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆడేశీలా, పిఎస్సిఎస్ చైర్మన్ సంజు ముండే, నాయకులు తిరుమల గౌడ్, జాదవ్ రమేష్,రవినాయక్,జాదవ్ భీంరావ్, ఫార్మసిస్ట్ శివాజీ, స్టాఫ్ నర్స్ కాంత తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వార్తలు

## కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో చేరికలు

**ఆహ్వానించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి**



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** గాంధీభవన్లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండిరమేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు పీజేఆర్ శిష్యులు కర్క పెంటయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కార్మిక విభాగం నాయకులు కర్క నాగరాజుకు ఐ.యన్.టి.యు.సి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి. అనంతరం వారు మాట్లాడుతు వీరి చేరికతో కూకట్పల్లి లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.యన్.టి.యు.సి నాయకులు జనక్ ప్రసాద్, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి,సూరజ్ కుమార్ తివారి,సాధు ప్రతాప్ రెడ్డి,అశోక్, కర్క మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం అందజేసిన సీకే బాబు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో జీవన జ్యోతిర్లింగ నూతన శివాలయానికి ఉట్ల శివారులో వెంచర్ నిర్మిస్తున్న సీకే బాబు ఈరోజు నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి రూ.5 లక్షల విరాళం శివాలయం కమిటీ చైర్మన్ అంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి సహాయ సహకారం అందించిన సీకే బాబుకు వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ స్వాములు శ్రీకాంత్, మ్యాదరి శంకరయ్య, గ్రామస్తులు వడ్ల ఆనంద్ చారి, రాజేందర్ రెడ్డి, వడ్ల అశోక్ చారి, శ్రీనివాస్ గౌడ్, సారా శ్రీనివాస్, నరేందర్ గౌడ్, కోర్రబోయిన నరేష్, శ్రీనివాస్ యాదవ్, మంద రమేష్, బ్రహ్మేంద్ర గౌడ్, మల్లేష్, పుట్టి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి



**వాస్తవ నేస్తం,వైరా:** ఈనెల 26వ తేదీన వైరాకు వస్తున్న బీజేపీ విజయ సంకల్ప యాత్ర ని విజయవంతం చేయాలని వైరా అధ్యక్ష, కార్యదర్శులని కోరిన డాక్టర్ జీవీ ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవీ మాట్లాడుతూ.. మూడసారి మోడీ సర్కారు రావడం కోసం మనమందరం కంకణ బద్ధులై పని చేయాలనీ వైరాలో విజయ సంకల్ప యాత్రకి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం లో వైరా టౌన్ బీజేపీ అధ్యక్షులు ఆలే భద్రయ్య బిజెపి వైరా టౌన్ ప్రధాన కార్యదర్శి మనుబోలు వెంకట కృష్ణ బీజేవైఎం వైరా టౌన్ అధ్యక్షులు వెంకట్ యాదవ్ ఓబీసీ మోర్చా వైరా టౌన్ అధ్యక్షులు ఒర్సు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండలంలోని మన్నూర్ గ్రామానికి చెందిన కదం నారాయణ(41) అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు నారాయణ వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించే వాడు తన సొంత పనుల కోసం బయట అప్పులు చేశాడు. చేసిన అప్పులు ఎలా తీర్చలోనని రోజు ఆవేదన చెందేవాడు దింతో మనస్తాపానికి గురై ఈ నెల ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

# ఢిల్లీ రైతు ఉద్యమాన్ని బలపర్చాలి

**సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన**
**నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం**



**వాస్తవ నేస్తం,వైరా:** ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మరలా ఉద్యమం చేపట్టి పంజాబ్ రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా శనివారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కనీసం మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, పంటల ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర ప్రకటించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణం, రూరల్ మండల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరావు, నాయకులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నరసింహారావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, సంక్రాంతి నర్సయ్య, నారికొండ అమరేందర్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, ఓర్సు సీతారాములు, తోట కృష్ణవేణి, కురుగుంట్ల శ్రీనివాసరావు, షేక్ జానిమియా, యనమద్ది కృష్ణ, వడ్లమూడి మధు, కామినేని రవి, చిత్తారు మురళి, దేవబత్తిని వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ తవ్వకాల పై నిఘా

**మైనింగ్, చెరువుల సంరక్షణ కమిటి కన్వీనర్, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి**



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** అక్రమ మైనింగ్ తవ్వకాల పై నిఘా పెట్టినట్లు మైనింగ్, చెరువుల సంరక్షణ కమిటి కన్వీనర్, సంగారెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి డివిజినల్ పరిదిలో పటాన్చెరు మండలం లక్దారం, జిన్నారం మండలం ఖాజీపల్లి లో మొత్తం 78 మైనింగ్ కంపెనీలు ఉన్నాయని, ఇందులో 5 మైనింగ్ కపెనిలు నిబంధనలకు లోబడి పని చేయపోవడం వల్ల మూసివేయడం జరిగిందన్నారు. రవాణాశాఖ అధికారులు అధిక లోడ్ వెళ్ళుతున్న వాహనాలను గుర్తించి 79 వాహనాలకు గాను 22.00 లక్షల జరిమానా విధించారని తెలిపారు. ఖాజిపల్లి పరిధిలో 18 మైన్స్ క్వారీలపై వివిదారకలాపిర్యాదులు అందాయి, వాటిపై కాలుష్య నివారణ మండలి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుధంగా ఆయ శాకల సమన్వయంతో మొత్తం 26 పొలిసు కేసులు బుక్ చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుధంగా మైనింగ్ కంపెనీలు నిర్వహించినచో వారిపై కటినమైన కేసులు బుక్ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడి మైన్స్ మధుకుమార్, పఠాన్ చెర్ డిఎస్పి రవీందర్ రెడ్డి,నీటిపారుదల శాఖాధికారులు పాల్గొన్నారు.

# ప్రభు గౌడ్ కు ఎంపీ టికెట్ కేటాయించాలి

**గౌడ సంఘం నేతలు**



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్ కు మెదక్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ టికెట్ కేటాయించాలని గౌడ సంఘం నేతలు అన్నారు. సంగారెడ్డిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మెదక్ ఎంపీ సీట్లు గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని బిఆర్ఎస్ అధిష్టానాన్ని వారు కోరారు. 40 సంవత్సరాలుగా రాజకీయంలో ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్న ప్రభు గౌడ్ ను గుర్తించి ఎంపీ టికెట్ కేటాయించాలని కోరారు. గతంలో మల్లికార్జున గౌడ్ కు ఎంపీ టికెట్ ఇస్తే గెలిచారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రభు గౌడ్ కు ఎంపీ టికెట్ ఇస్తే తప్పకుండా గెలిపించుకుంటామని వారు తెలిపారు. ప్రభూ గౌడ్ మాట్లాడుతూ... మెదక్ పార్లమెంట్ సీటును రెండుసార్లు ఒకే అభ్యర్థికి కేటాయించారాని, ఈసారి సంగారెడ్డి ప్రాంతానికి ఎంపీ టికెట్ కేటాయించాలని వారు కోరారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో పనులు పేదల కోసం చేసిన, ప్రజల ప్రేమ అభిమానం ఆదరణ నాకు బలం నా జీవితం ప్రజలకే అంకితం చేస్తూ కొత్త 40 సంవత్సరాలు నుంచి ఇప్పటివరకు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసమే పాటుపడుతున్న టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మెదక్ ఎంపీ సీటు కేటాయించడంలో తనను పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ , కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షులు జంగయ్య గౌడ్ ,మాజీ జెడ్పీటీసీ మల్లగౌడ్, నరసింహ గౌడ్ , సుధాకర్ గౌడ్ , మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాశికి, జ్యోతిర్లింగాలకు బయలుదేరిన స్వాములు



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట లోని గంజి వెనుక శివ పంచాక్షరి హనుమాన్ మందిరం సన్నిధానంలోని 20 మంది శివ స్వాములు ఇరుముడులకు పూజలు నిర్వహించి, శనివారం హనుమాన్ మందిరంలో శివనామ స్మరణలతో భక్తిశ్రద్ధలతో శివ స్వాములు భజనలు నిర్వహించారు. కాలనీవాసులందరూ ఈ పూజలో పాల్గొని వారి యొక్క భక్తిని చాటుకున్నారు. శివ స్వాములు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఇరుముడులతో కాశికి, జ్యోతిర్లింగాలకు బయలుదేరారు.

## ఘనంగా రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలు



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** సమతా మూర్తి సంత్ రవిదాస్ మహారాజ్ 647వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో డీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ మహారాజ్ మాట్లాడుతూ.. రవిదాస్ మహారాజ్ మాఘా పౌర్ణిమ రోజున చర్మ కార కుటుంబంలో జన్మించి, అంటరాని కులాల విముక్తి కోసం కృషి చేశారన్నారు. శూద్ర,అంటరాని కులాలకు ఎప్పుడైతే అందరికి భోజనం లభిస్తుందో ఎప్పుడైతే ఆకలితో నిద్రపోకుండా, ఎక్కువ తక్కువ బేధం లేకుండా ప్రజలు జీవిస్తూ ఉంటారో అలాంటి సమాజాన్ని, అలాంటి పాలన వ్యవస్థను రావిదాస్ మహారాజ్ కోరుకున్నారని అన్నారు. రవిదాస్ మహారాజ్ తనను తాను చామర్ గా ప్రభోదించుకుంటూ కులాలను దేవుడు సృష్టించలేదు, వాటిని మనిషే సృష్టించాడని అన్నారని తెలిపారు. మనిషి కులంను బట్టి ఉన్నత వంతుడు కాలేదని గుణఖితో గొప్పవాడు అవుతాడని ఆనాడే 14 వ శతబ్దంలో సంత్ రావిదాస్ మహారాజ్ బోదించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు మహారాజ్, రామకృష్ణ జగదీష్, రాకేష్, ప్రశాంత్, జయశిలా మహారాణి తదితరులు పాల్గొన్నారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# పేటీఎంకు గూగుల్ షాక్.. వ్యాపారులకు స్పీకర్ క్యూఆర్ ప్యాడ్స్!

ంంందేశంలో తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ప్రముఖ ఫిన్ టెక్ దిగ్గజం పేటీఎంకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా గూగుల్ భారీ షాక్ ఇచ్చింది.త్వరలోనే త్వరలో భారత్‌లో మిలియన్ల మంది చిరు వ్యాపారులకు ఆడియో అలర్ట్‌తో కూడిన క్యూఆర్ కోడ్‌తో లావాదేవీలు జరిపే స్పీకర్ సౌండ్‌ప్యాడ్స్ విడుదల చేస్తామని ప్రకటించింది. పేటీఎం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేలా, క్యాష్ చేసుకునేలా ఇతర ఫిన్ టెక్ కంపెనీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది పేటీఎం యూజర్లు యూపీఐ పేమెంట్స్ కోసం చిరు వ్యాపారులు సౌండ్ బాక్స్‌లను వినియోగిస్తున్నారు. దీనిపై ఆర్బీఐ ఆంక్షలు విధించింది. మార్చి చివరి నాటికి లావాదేవీలు క్లోజ్ చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో రంగంలోకి దిగిన గూగుల్.. గతేడాది తన సౌండ్ బాక్సుల పనితీరు ఎలా ఉంది. లావాదేవీలు ఎలా జరుగుతున్నాయి. అనే అభిప్రాయాలు సేకరించింది. గూగుల్ సౌండ్ బాక్స్‌లకు మంచి స్పందన రావడంతో వచ్చే ఆర్థిక సంవత్సరంలో మిలియన్ల సౌండ్ బాక్కులు వ్యాపారులకు అందించాలని నిర్ణయించింది.గూగుల్ సౌండ్ బాక్సులను ఇంగ్లిష్‌తోపాటు హిందీ, కన్నడ, తమిళం, బెంగాలీ, మరాఠీ, గుజరాతీతో సహా ఆరు భారతీయ భాషల్లో ఆడియో అలర్ట్‌ను అందించే గూగుల్ సౌండ్ ప్యాడ్స్ కోసం వ్యాపారులు గూగుల్ ప్లే యాప్ ద్వారా సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. ఈ సబ్ స్క్రిప్షన్ రోజువారీ లేదా ఏడాది ప్లాన్ అనంతరం ఈ ఆడియో డివైజ్ పొందవచ్చు. రోజువారీ




ప్లాన్‌లో, వ్యాపారులు వన్‌టైమ్ సబ్‌స్క్రిప్షన్ కింద రూ.499 చెల్లించాలి. తర్వాత వారి సెటిల్‌మెంట్ ఖాతా నుంచి నెలలో 25 రోజులపాటు రోజుకు రూ.5 డిడక్ట్ అవుతుంది. ఏడాది ప్లాన్‌లో వ్యాపారి సెటిల్‌మెంట్ అకౌంట్ నుంచి రూ.1,499 డిడక్ట్ అవుతుందని గూగుల్ ప్రకటించింది. క్యూర్ కోడ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించే ప్రయత్నంతో ఆడియో నోటిఫికేషన్ సేవలను పొందుతున్న వ్యాపారులకు క్యాష్‌బ్యాక్ ఆఫర్లను అందించనుంది. గూగుల్‌పే క్యూర్ కోడ్ ద్వారా నెలకు రూ.400 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలు జరిగిన తర్వాత రూ.125 క్యాష్‌బ్యాక్ పొందవచ్చని గూగుల్ తెలిపింది.

## అత్యంత తక్కువ ధరలో ఈ మారుతి కారు




కారు కొనాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. కానీ ఆఫీసు అవసరాలతో పాటు కుటుంబ సభ్యులు విహార యాత్రలు చేయడానికి సౌకర్యంగా ఉండే వాహనాలపై ఎక్కువగా దృష్టి పెడుతూ ఉంటారు.అయితే చిన్న ఫ్యామిలీ అయితేపెద్ద కారును తీసుకొని ప్రయోజనం ఉండదు. అయితే చిన్న కారు కొనాలనుకునేవారు మైలేజ్ తో పాటు లో బడ్జెట్ ఉండాలనుకుంటారు. ఈ క్రమంలో కొన్ని కంపెనీలు రూ.5 లక్షల లోపు కార్లను అందిస్తున్నాయి. ఆ కారు వివరాల్లోకి వెళితే.. దేశంలో అత్యధిక కార్లను విక్రయిస్తోంది మారుతి సుజుకీ కంపెనీ. దీని నుంచి రిలీజ్ అయిన్న కార్లు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నాయి. మారుతి నుంచి మార్కెట్లోకి వచ్చిన ఆల్టో కే 10 పెట్రోల్ తో పాటు సీఎన్ జీ వేరియంట్ లో లభిస్తోంది. ఆల్టో కే 10 లీటర్ డ్యూయెల్ జెట్ ఇంజిన్ కలిగిన ఇందులో 67 బీహెచ్ పీ పవర్, 89 ఎన్‌ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. 5 స్పీడ్ మాన్యువల్, 5 స్పీడ్ ఏఎంటీ గేర్ బాక్స్ ను కలిగిన ఈ కారు రూ.3.99 లక్షల నుంచి ప్రారంభ ధరను కలిగి ఉంది. ఆల్టో కే 10 మొత్తం నాలుగు వేరియంట్లలో లభిస్తోంది. ఇది సీఎన్ జీ వేరియంట్ లో 57 బీహెచ్ పీ పవర్, 82 ఎన్ ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇందలో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ గేర్ బాక్స్ మాత్రమే కలిగి ఉంది. చిన్న ఫ్యామిలీకి తక్కువ ధరలో కారు కొనాలనుకునే వారికి ఇది సౌకర్యంటా ఉంటుంది. ఇందులో 7 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, కీ లెస్ ఎంట్రీ, డిజిటల్ ఇనిస్ట్రిమెంట్ క్లస్టర్, స్టీరింగ్ మౌంటెడ్, మాన్యువల్ గా సర్దుబాటు చేయగల ఫీచర్లు ఉన్నాయి.

## ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.10వేల కోట్ల ఆదాయం

THERMAX

హరిత విద్యుత్, పర్యావరణ పరిష్కారా లను అందించే థర్మాక్స్ మూడేళ్లుగా 25% వృద్ధిని నమోదు చేస్తోందని ఆ సంస్థ ఎండీ, సీఈఓ ఆశిష్ భండారి తెలిపారు. హైదరాబాద్‌లో శుక్రవారం సంస్థ సరికొత్త ఆవిష్కరణలు, హరిత పరిష్కారాలను ప్రదర్శించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆదాయం రూ.10వేల కోట్లకు చేరుకుంటుందని ఆశిష్ పేర్కొన్నారు. ఔషధరంగం, దుస్తులు, నీటి శుద్ధి, సిమెంట్, ఆహార పరిశ్రమలకు కావాల్సిన పునరుత్పాదక విద్యుత్ శక్తి, ఇంధన పొదుపు సేవలను తమ సంస్థ అందిస్తున్నట్లు తెలిపారు. 15 రంగాల్లో వందల ఉత్పత్తులను అందిస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక వ్యర్థాల నుంచి విద్యుత్ తయారీ, శీతలీకరణ, నీటి పునర్వినియోగ సాధనాలు, కూలింగ్ టవర్లలాంటివి ఏర్పాటు చేస్తామని చెప్పారు. హరిత భవనాలకు కావాల్సిన అన్ని ఉత్పత్తులూ తాము తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. శ్రీసిటీలో తమకు ప్లాంటు ఉందని, చెన్నైలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రం ఉందని తెలిపారు. పరిశ్రమలు పర్యావరణహితంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఇది ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఒకసారి వీటిని ఏర్పాటు చేసుకుంటే, పరిశ్రమ నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు...

# 6జీ టెక్నాలజీపై పరిశోధనకు ప్రతిష్టాత్మక కంపెనీల జట్టు

టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో సాంకేతిక పరికరాలను మరింత సమర్థంగా తయారుచేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే వాటిలో చాలామార్పులు చేస్తున్నారు. భవిష్యత్తు అవసరాలను తీర్చేలా డేటాలోనూ, దాని వేగంలోనూ మరిన్ని పరిశోధనలు జరగాలని నిపుణులు భావిస్తున్నారు.ప్రస్తుతం వాడుతున్న 5జీకి బదులు 6జీపై ఎన్నో సంస్థలు ఇప్పటికీ పరిశోధనలు చేస్తున్నాయి.తాజాగా సమాజంపై నేరుగా ప్రభావం చూపనున్న 6జీ సాంకేతికత, 6జీ వినియోగంపై సంయుక్తంగా పరిశోధన చేసేందుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ), నోకియా భాగస్వామ్యం కుదుర్చుకు న్నాయి. ఇందులో భాగంగా బెంగళూరులో 6జీ పరిశోధనల కు అవసరమయ్యే ల్యాబ్‌ను సైతం ప్రారంభించారు. రేడియో టెక్నాలజీస్, ఆర్కిటెక్చర్, ఎయిర్ ఇంటర్‌ఫేస్‌లో మెషీన్ లెర్నింగ్ యాప్ అప్లికేషన్.. ఈ మూడు విభాగాల్లో పరిశోధన లు చేస్తారని నోకియా తెలిపింది. ఐఐఎస్‌సీతో జట్టు కట్టడం ద్వారా భారత్‌లో 6జీ సాంకేతికతపై తాము ఇచ్చిన హామీని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని నోకియా పేర్కొంది. ప్రపంచాన్ని దృష్టిలో




పెట్టుకునే ఈ పరిశోధనలు ఉంటాయని, అయితే భారత్‌లో సమస్యలకు పరిష్కారం చూపేందుకే ప్రాధాన్యం ఇస్తామని వివరించింది. ఇంధన సామర్థ్య కమ్యూనికేషన్ వ్యవస్థలు, నెట్‌వర్క్‌ల సామర్థ్యాన్ని మెరుగపర్చ డం, ఏఐ వినియోగం, రవాణా భద్రతను మెరుగుపర్చడం, ఆరోగ్య సంరక్షణ, విద్య వ్యాప్తి విస్తరణ నిమిత్తం నెట్‌వర్క్ సెన్సార్ సాంకేతికతలను అభివృద్ధి చేయడం లాంటి వాటిపై ఈ పరిశోధనల సాగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# హాఫ్ సెంచరీతో మెరిసిన యశస్వీ, గోడలా నిలబడిన జురెల్..


వైజాగ్, రాజ్‌కోట్ టెస్టుల్లో ఇంగ్లండ్ భరతం పట్టిన భారత జట్టు రాంచీ టెస్టులో తడబడింది. టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్ వైఫల్యంతో ఆలౌట్ ప్రమాదంలో పడింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(73) హాఫ్ సెంచరీతో కదం తొక్కినా మిగతా వాళ్లు చేతులెత్తేశారు. చివర్లో ధ్రువ్ జురెల్(30 నాటౌట్), కుల్దీప్ యాదవ్(17 నాటౌట్) అద్భుత పోరాటంతో జట్టును ఆదుకున్నారు.దాంతో, రెండో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా 7 వికెట్ల నష్టానికి 219 రన్స్ చేసింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన 134 పరుగులు వెనకబడి ఉంది. ఇంగ్లండ్ యువ స్పిన్నర్లు షోయబ్ బషీర్ నాలుగు, టామ్ హర్ట్లే రెండు వికెట్లు పడగొట్టారు. రెండో రోజు తొలి సెషన్‌లోనే ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసిన భారత్‌కు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. ఇన్నింగ్స్ మొదలెట్టిన కాసేపటికే కెప్టెన్ రోహిత్ శర్మ(2)ను అండర్సన్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత యశస్వీ(73), శుభ్‌మన్ గిల్(38) ఆచితూచి ఆడి ఇన్నింగ్స్ నిర్మించారు. అయితే.. బషీర్ సూపర్ డెలివరీతో గిల్‌ను ఔట్ చేశాడు. ఆ కాసేపటికే రజత్ పాటిదార్(17), రవీంద్ర జడేజా(12)లు ఔటయ్యారు. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న జైస్వాల్‌ను బౌల్డ్ చేసిన బషీర్ భారత్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. రాజ్‌కోట్ టెస్టులో అదరగొట్టిన సర్ఫరాజ్ ఖాన్(14), రవిచంద్రన్ అశ్విన్(1)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. దాంతో, రెండో రోజే టీమిండియా ఆలౌట్ అయ్యేలా కనిపించింది. 177 పరుగులకే ఏడు వికెట్లు పడిన సమయంలో జురెల్, కుల్దీప్‌లు పట్టుదలగా ఆడారు.



ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఎనిమిదో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. మూడో రోజు వీళ్లిద్దరూ ఎంత సేపు ఆడుతారు? ఇంగ్లండ్‌కు ఎంత ఆధిక్యం వస్తుంది? అనేది చూడాలి. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ఇంగ్లండ్‌ను అరంగేట్ర పేసర్ ఆకాశ్ దీప్ వణికించాడు. అతడి దెబ్బకు 112 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను రూట్ ఆదుకున్నాడు. బెన్ ఫోక్స్(47), రాబిన్సన్(58)లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఓవర్‌నైట్ స్కోర్ 302/7తో రెండో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ మరో 53 పరుగులు జోడించింది. పేసర్ ఓలీ రాబిన్సన్(58) కెరీర్‌లో తొలి హాఫ్ సెంచరీ బాదగా.. జో రూట్(122) నాటౌట్‌గా నిలిచాడు. జడేజా 4 వికెట్లు తీయడంతో ఇంగ్లండ్ 353 పరుగులకు ఆలౌటయ్యింది.

## పహల్గామ్‌లో మంచు వర్షాన్ని ఆస్వాదిస్తున్న సచిన్

మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ప్రస్తుతం కశ్మీర్ లో పర్యటిస్తున్నారు. కుటుంబంతో కలిసి తొలిసారి ఆయన కశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడ ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు. భార్య అంజలి, కుమార్తె సారాతో కలిసి హిల్ స్టేట్‌లో శీతల వాతావరణాన్ని ఆస్వాదిస్తూ తన విలువైన సమయాన్ని సరదాగా గడుపుతున్నారు. తాజాగా కశ్మీర్‌లోని హిల్ స్టేషన్ పహల్గామ్ ను సచిన్ సందర్శించారు. అక్కడ మంచు వర్షాన్ని ఆస్వాదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను మాస్టర్ బ్లాస్టర్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఆ ఫొటోలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ పర్యటనలో సచిన్ పలు ప్రాంతాలను కూడా సందర్శిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి క్రికెట్ బ్యాట్‌ల తయారీ కేంద్రాన్ని కూడా సచిన్ విజిట్ చేశారు. కశ్మీర్‌లో మాత్రమే లభించే విల్లో చెట్టు టేకుతో తయారు చేసిన బ్యాట్లను ఆయన పరిశీలించారు. బ్యాట్ నాణ్యత, ఇతర అంశాలపై

బ్యాట్ తయారీ కేంద్రం వారితో చర్చించారు. తన తొలి బ్యాట్ కశ్మీర్ విల్లోతో చేసిందేనని ఈ సందర్భంగా సచిన్ గుర్తు చేసుకున్నారు. తన సోదరి ఆ బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చిందని చెప్పుకొచ్చారు. అదేవిధంగా సచిన్.. జమ్మూ కాశ్మీర్‌లోని ఉరీ సెక్టార్‌లోని నియంత్రణ రేఖపై చివరి పాయింట్ అయిన అమన్ సేతు వంతెనను కూడా సందర్శించారు. గంట పాటు అక్కడే ఉన్నారు. అమన్ సేతు సమీపంలోని కమాన్ పోస్ట్ వద్ద సైనికులతో కాసేపు ముచ్చటించారు.

స్పోర్ట్స్

## హాకీ జట్టు చీఫ్ కోచ్ రాజీనామా.. గౌరవం లేదనే వైదొలిగిందా?




భారత మహిళల హాకీ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. చీఫ్ కోచ్‌గా ఉన్న జన్నెకె స్కాప్‌మన్ శనివారం తన పదవికి రాజీనామా చేసింది. భారత్‌లో మహిళలకు తగిన గౌరవం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన రెండు రోజులకే ఆమె పదవి నుంచి వైగొలగడం గమనార్హం. 'భారత మహిళల సీనియర్ హాకీ జట్టు జట్ఉట చీఫ్ కోచ్ పదవి నుంచి వైదొలుగుతున్నా. హాకీ ఇండియా, సాయ్‌లకు ఒక నెల ముందస్తు నోటీస్ పంపిస్తున్నా. మార్చి 23వ తేదీన నా పదవి ముగుస్తుంది. నాకు రావాల్సిన బకాయిలను త్వరగా చెల్లించాలని కోరుతున్నా. భారత జట్టుతో తాను కొనసాగిన సమయం ఎప్పటికీ గుర్తుండిపోతుంది' అంటూ స్కాప్‌మన్ వెల్లడించింది. ఈ ఏడాది ఆగస్టు వరకు హాకీ ఇండియాతో కాంట్రాక్ట్ ఉంది. ప్యారిస్ ఒలింపిక్స్ తర్వాత 46 ఏండ్ల స్కాప్‌మన్ జట్టును వీడాల్సి ఉంది. కానీ, అనూహ్యంగా ఐదు నెలల ముందే ఆమె రాజీనామా సమర్పించింది. నెదర్లాండ్స్‌కు చెందిన స్కాప్‌మన్ 2020 జనవరిలో అనలిటికల్ కోచ్‌గా భారత జట్టులో చేరింది. టోక్యో ఒలింపిక్స్ తర్వాత ఆమె చీఫ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టింది. స్కాప్‌మన్ ఆధ్వర్యంలో భారత జట్టు అద్భుత విజయాలు సాధించింది. 2022 ఆసియా కప్, కామన్‌వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం నెగ్గింది. అంతేకాదు నిరుడు ఆసియా క్రీడల్లో కాంస్య పతకం గెలిచిన భారత జట్టు.. ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో బంగారు పతకం కొల్లగొట్టింది. అయితే.. ప్రతిష్ఠాత్మకమైన ప్యారిస్ ఒలింపిక్స్ మాత్రం బెర్తు దక్కించుకోలేకపోయింది. వరుసగా ఆసియా గేమ్స్, ఎఫ్ఐహెచ్ ఒలింపిక్స్ క్వాలిఫయర్‌లో దారుణంగా విఫలమై విశ్వ క్రీడల బెర్తు దూరం చేసుకుంది. అయినా సరే స్కాప్‌మన్‌ను కొనసాగించాలని హాకీ ఇండియా భావించింది. కానీ, ఆమె వారం క్రితం హాకీ ఇండియాపై తీవ్ర ఆరోపణలు చేసింది. తనను ఎవరూ గౌరవించడం లేదని, భారత్‌లో మహిళలకు తగిన ప్రాధాన్యం లేదని స్కాప్‌మన్ అంది. దాంతో, ఆమె కోచ్ పదవికి రాజీనామా చేసే చాన్స్ ఉందనే ఊహగానాలు వినిపించాయి. అనుకున్నట్టుగానే స్కాప్‌మన్ పదవి నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించింది.

# అన్నీ రిజెక్ట్ చేశా



కన్నడ బుల్లితెర నటి వైష్ణవి గౌడ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తరచూ తన ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌కు టచ్‌లో ఉంటుంది. వైష్ణవి గౌడకు ఇప్పటి వరకు 300 వరకు పెళ్లి సంబంధాలు వచ్చినట్లు ఆమె చెప్పి అందరినీ షాక్‌కు గురిచేసింది.జీ కన్నడ ఛానెల్‌లో ప్రసారమయ్యే సీతారాం సీరియల్‌లో మెరిసిన వైష్ణవికి ఎన్ని పెళ్లి ప్రపోజల్స్ వచ్చాయో తెలుసా? అంటూ కన్నడ సోషల్ మీడియాలో ఒక వార్త ట్రెండ్ అవుతుంది. కన్నడ బిగ్ బాస్ నందు ఈ సీజన్‌లో పాల్గొన్న వైష్ణవి ఎలిమినేట్ అవుతున్న సమయంలో.. మీకు ఎన్ని లవ్ ప్రపోజల్స్, పెళ్లి సంబంధాలు వచ్చాయని హీరో కిచ్చా సుదీప్ అడుగుతాడు. అందుకు సమాధానంగా వైష్ణవి కూడా కొంత సమయం ఆలోచించి దాదాపు 200 నుంచి 300 ప్రపోజల్స్ వచ్చాయని చెప్పింది. ఇది విన్న సుదీప్, 'అయ్యో.. వీటిలో ఒక్క ప్రపోజల్ కూడా మీకు కనెక్ట్ కాలేదా..? అని అడిగాడు. లేదని చెప్పేసిన ఈ బ్యూటీ ఇక నుంచి భవిష్యత్‌లో ఎలాంటి ప్రపోజల్స్ చూడాలని అనిపించలేదని తెలిపింది. 'నేను ఎప్పుడూ నా మనసుకు నచ్చిన పనే చేస్తాను.. కాబట్టి నా మనస్సు ఇప్పట్లో ఏ ప్రపోజల్‌ను చూడడానికి ప్రేరేపించలేదు. ఒకరిని ప్రేమించడం అంటే వాళ్ల మొహం చూడడం అనవసరం. ప్రేమ అంటూ చూడకుండానే మొదలు అవుతుంది. అని ఆమె చెప్పుకొచ్చింది. ఒకరి మొఖాన్ని చూడకుండా ప్రేమలో ఎలా పడుతావు అంటూ సుదీప్ షాక్ అయ్యాడు. ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీలో ఈ బ్యూటీ టాపిక్ వైరల్ అవుతుంది.




# ఆ సినిమాకు అక్కడా మోక్షం రాలేదు

ఈ సంక్రాంతికి తెలుగులో హనుమాన్ అతి పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిస్తే.. తమిళంలో పొంగల్ విన్నర్‌గా నిలిచిన సినిమా అయలాన్. శివకార్తికేయన్ హీరోగా రవికుమార్ అనే యువ దర్శకుడు రూపొందించిన ఈ సైఫై థ్రిల్లర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.ఒక ఏలియన్ భూమి మీదికి వచ్చి ఓ మానవుడితో స్నేహం చేస్తే ఎలా ఉంటుందనే కాన్సెప్ట్‌తో చాలా సరదాగా ఈ సినిమాను తీర్చిదిద్దాడు రవికుమార్. కొన్నేళ్లుగా శివకార్తికేయన్ సినిమాలన్నీ తెలుగులోనూ రిలీజవుతున్నాయి కానీ.. సంక్రాంతి పోటీ వల్ల ఆ టైంలో ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేయలేకపోయారు. రెండు వారాలు లేటుగా రిపబ్లిక్ డే వీకెండ్లో థియేట్రికల్ రిలీజ్ కోసం ఘనంగా ఏర్పాట్లు జరిగాయి. తెలుగులో ఈ సినిమాకు మంచి క్రేజ్ కూడా కనిపించింది. కానీ అయలాన్ సినిమాను తెలుగులో రిలీజ్ చేయాల్సిన నిర్మాతకు ఏవో లీగల్ ఇష్యూస్ తలెత్తి తెలుగు విడుదల ఆగిపోయింది. ఉదయం థియేటర్లకు వెళ్లిన వాళ్లకు షాక్ తగిలింది. షోలు రద్దయ్యాయి. ఆ రోజే కాదు.. ఆ వీకెండ్లో, ఆ తర్వాత కూడా అయలాన్ తెలుగు వెర్షన్ రిలీజ్ కాలేదు. ఐతే హిట్టు సినిమా కదా.. ఓటీటీలోకి వచ్చినప్పుడైనా చూద్దాం అనుకున్న వాళ్లకు నిరాశ తప్పట్లేదు. సన్ నెక్స్ట్‌లో కేవలం తమిళ వెర్షన్ మాత్రమే రిలీజ్ చేశారు. తెలుగు వెర్షన్ అక్కడ కానీ, మరో ఓటీటీలో కానీ రిలీజ్ కాలేదు. ఏవైనా లీగల్ ఇష్యూస్ ఉంటే థియేట్రికల్ రిలీజ్ వరకు పరిమితం కావాలి కానీ.. ఓటీటీలో కూడా సినిమా రిలీజ్ కాకపోవడం ఏంటో అర్థం కావడం లేదు. తెలుగులో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న శివ నుంచి ఓ పెద్ద హిట్ సినిమా వస్తే అది చూసే ఛాన్స్ మన ప్రేక్షకులకు లభించడం లేదు.

# తండ్రి చెప్పేశాడు.. కూతురు దాచిపెడుతోంది



ఒకప్పుడు సౌత్ ఇండస్ట్రీని ఏలింది అందాల తార శ్రీదేవి. ఇప్పుడు ఆమె తనయురాలు జాన్వి కపూర్ కూడా ఆ దిశగానే అడుగులు వేస్తున్న సంకేతాలు కనిపించాయి. ముందుగా హిందీ సినిమాల్లోనే అరంగేట్రం చేసి పేరు సంపాదించిన ఈ అమ్మాయి.. దేవరతో దక్షిణాది సినిమాలో అడుగు పెడుతున్న సంగతి తెలిసిందే. దీని తర్వాత రామ్ చరణ్ సరసన బుచ్చిబాబు సానా సినిమాలో నటించబోతున్నట్లు కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది.ఇటీవలే జాన్వి తండ్రి బోనీ కపూర్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. చరణ్ సినిమాతో పాటు తమిళంలో సూర్యకు జోడీగానూ జాన్వి నటించబోతున్నట్లు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ వార్త కాసేపటికే వైరల్ అయిపోయింది. చరణ్ సినిమాకు ఎట్టకేలకు హీరోయిన్ ఖరారైందని మెగా ఫ్యాన్స్ ఆ వార్తను సోషల్ మీడియాలో బాగా షేర్ చేశారు. ఐతే తండ్రీ కన్ఫమ్ చేసిన విషయాన్ని జాన్వి మాత్రం ధ్రువీకరించట్లేదు. టీం అధికారికంగా చెప్పకుండా తమ కుటుంబం ఈ విషయాన్ని బయటపెట్టడం ఇష్టం లేదో ఏమో.. ఆమె తండ్రి ప్రకటనపై సమాధానం దాట వేసింది. ఇటీవల మా నాన్న నా తర్వాతి సినిమాల విషయమై నాతో సహా ఎవరినీ సంప్రదించకుండా స్టేట్మెంట్ ఇచ్చారు. నేను ఏ సినిమాల్లో నటిస్తున్నానని ఆయన చెప్పారో వాటి గురించి నేను మాట్లాడలేను. ప్రస్తుతానికి నేను దేవర, మిస్టర్ అండ్ మిసెస్ మహి, ఉలజ్ సినిమాల్లో నటిస్తున్నా అని జాన్వి వెల్లడించింది. తనకు దక్షిణాది సినిమాలపై ప్రత్యేక ఆసక్తి ఉన్నట్లు ఈ సందర్భంగా జాన్వి చెప్పింది. చిన్నపుడు ఇంద్ర సినిమాను టీవీలో చూడడం తనకు ఇంకా గుర్తుందని.. ఇప్పుడు సౌత్ సినిమాల్లో నటిస్తుండడంతో తన సొంతగడ్డకు తిరిగి వచ్చిన ఫీలింగ్ కలుగుతోందని ఆమె పేర్కొంది.

# జ్యోతిక ఆసక్తికర వ్యాఖ్యలు..



సీనియర్ హీరోయిన్ జ్యోతిక.. హీరో సూర్యతో పెళ్లి తర్వాత చాలాకాలం సినిమాలకు దూరంగా ఉంది. కొన్నేళ్ల క్రితం తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి జాగ్రత్తగా స్క్రిప్ట్ సెలక్ట్ చేసుకుంటూ ముందుకెళ్తోంది.ఎక్కువగా లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటించడం మాత్రమే కాకుండా కంటెంట్ ఉండి, తన పాత్రకు ప్రాధాన్యత ఉంటే హీరోల సరసన లీడ్ రోల్ చేయడానికి కూడా సిద్ధమవుతోంది. ఇక ఎన్నో ఏళ్ల తర్వాత తను బాలీవుడ్లోకి రీ ఎంట్రీ ఇవ్వడానికి కూడా సిద్ధమవుతోంది. త్వరలోనే 'సైతాన్' అనే సినిమాతో హిందీ ప్రేక్షకులను పలకరించనుంది. ఇక ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో అజయ్ దేవగన్ను సౌత్ హీరోలతో పోలుస్తూ జ్యోతిక చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.సినిమా మొత్తం షూటింగ్లో అజయ్ ప్రవర్తించిన విధానం నన్ను బాగా సర్ప్రైజ్కు గురిచేసింది. నేను సౌత్లో చాలామంది హీరోలతో, దాదాపు అందరితో కలిసి పనిచేశాను. తాజాగా నా చివరి చిత్రం మమ్ముట్టి సార్తో చేశాను. ఈ సినిమా అజయ్తో చేస్తున్నాను. నేను ఇన్నేళ్ల తర్వాత ఒక విషయం తెలుసుకున్నాను. అది ఏంటంటే మన పని కోసం మనం ఎంత చేస్తామనేది చాలా ముఖ్యం. అజయ్ అసలు ఏ స్వార్థం లేకుండా ఈ సినిమా కోసం కష్టపడ్డాడు. ఆఖరికి పోస్టర్లో కూడా నాకు చాలా ప్రాధాన్యత ఇచ్చాడు. సౌత్లో హీరోలతో సినిమాలు చేసినా కూడా ఎవరూ పోస్టర్లో ఇంత ప్రాధాన్యత ఇవ్వరేమో" అంటూ పోస్టర్ గురించి, అజయ్ గురించి వ్యాఖ్యలు చేసింది జ్యోతిక.సినిమాలకు అసలైన స్టార్స్ అనిపిస్తుంది. తీసుకునేవాళ్లు చాలామంది ఉంటారు. కానీ తిరిగి ఇచ్చేవాళ్లు చాలా తక్కువ. వాళ్లు సినిమా కోసం తిరిగి ఇస్తున్నారు.



# శనివారం మాత్రమే శవాలు లేపే నాని.!

టాలీవుడ్ హీరో నాని నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ 'సరిపోదా శనివారం' నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్?గా నటిస్తుండగా.. ఎస్?జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది.

ఇదిలావుంటే నేడు నాని పుట్టినరోజు.. ఈ సందర్భంగా 'సరిపోదా శనివారం' మేకర్స్ నానికి విషెస్ తెలుపుతూ.. గ్లింప్స్ విడుదల చేశారు. "కోపాలు రకరకాలు. ఒక్కో మనిషి కోపం ఒక్కోలా ఉంటుంది. కానీ ఆ కోపాన్ని క్రమబద్ధంగా, పద్ధతిగా వారంలో ఒక్కరోజు మాత్రమే చూపించే పిచ్చి నా కొడుకుని ఎవరైనా చూశారా.. నేను చూశా అంటూ గ్లింప్స్ సాగింది. ఇక ఈ వీడియో చూస్తుంటే.. సూర్య పాత్రలో నాని కనిపిస్తుండగా.. తన కోపాన్ని మొత్తం కేవలం శనివారమే మాత్రమే చూపిస్తాడు. అయితే శనివారం మాత్రమే నానికి కోపం ఎందుకు వస్తుంది? మిగతా రోజులు నార్మల్ గా ఎందుకు రియాక్ట్ అవుతాడు? అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. చూస్తుంటే నాని ఈ సారి యాక్షన్ మోడ్ లో బీభత్సం సృష్టించబోతున్నట్లు తెలుస్తుంది. చివరి షాట్ లో ఎస్‌జే సూర్య పోలీస్ గెటప్ లో ఒక విధమైన వెటకారంతో బర్త్ డే విషెష్ చెప్పడం గ్లింప్స్ కే హైలెట్ గా నిలిచింది. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com